

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

శుక్రవారం 22 ఆగస్టు 2025 పేజీలు 8


మొదటి మొగుడు అండతో.. నాల్గవ మొగుడు సపోర్ట్‌తో......



# ఒక్కొక్కటిగా వెలుగులోకి..

## దివ్యమైన నిత్య ప్రేమికురాలి భాగోతాలు

వివరాలు 2లో

- సంచలనంగా మారిన నేటి దినపత్రిక సూర్య కథనం
- ఒక్కొక్కరిగా బయటకొస్తున్న బాధితులు...
- పోలీసుల పాత్రపైనా అనుమానాలు?
- బాధితులతో జరిపిన ప్రేమ పాఠాల్లో కొత్త కోణాలు
- మురా ఉచ్చులో సెల్‌ఫోన్ రిపేరుదారుడు, కార్పొరేటర్ కొడుకుతో పాటు బడాబాబులు...
- కృష్ణలంక నుంచే ఆపరేషన్...భారీగానే చెల్లించుకున్న వైనం

" నిత్య ప్రేమికురాలి మోసపు రాసలీలలు ఒక్కొక్కటిగా బయటకొస్తున్నాయి. నేటి దినపత్రిక సూర్య కథనంతో నిత్య ప్రేమికురాలి డొంక కదులుతుంది. ప్రేమ పేరుతో జరిపిన విలాస మోసాలతో దివ్యమైన బాధితులు నేటి దినపత్రిక సూర్యను ఆశ్రయిస్తున్నారు. ఏ విధంగా నిత్య ప్రేమికురాలి మోజులో మోసపోయి.... పోలీసుల వద్ద న్యాయం జరగక లక్షల్లో చెల్లించుకున్న వైనంపై లబోదిబోమంటున్నారు. "

గణేష్ ఉత్సవాల్లో

## ఆధ్యాత్మిక శోభ వెల్లివిరియాలి



ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 21, మేజర్ న్యూస్ : వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసేలా జరిగేలా చూడటంలో వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ

మిగతా 2లో...

## పథకాలు ప్రజలకు చేరేలా అవగాహన

ప్రభుత్వ విప్, సెంట్రల్ శాసనసభ్యులు బోండా ఉమా




వివరాలు 2లో...




హాకర్ల పొట్టకొట్టి కాంట్రాక్టర్‌కు లబ్ధి

# ఏంటి పెద్దన్న ఇదేనా న్యాయం?

- అధికారులు సైతం పార్కింగ్ కాంట్రాక్టర్‌కే సపోర్ట్
- చైనా వాల్ నుంచి బ్రాహ్మణవీధి మలుపు వరకు నో టెండర్
- కొత్తవారు నెలకు రెండు నుంచి మూడు లక్షలు చెల్లిస్తామన్న అనుమతి నిరాకరణ
- పాత పార్కింగ్ కాంట్రాక్టర్ దేవస్థానానికి రూపాయి కట్టకున్నా దోపిడీకి గ్రీన్ సిగ్నల్
- దుర్గమ్మ ఆదాయానికి భారీగా గండి....అధికారుల తీరుపై వెల్లువెత్తుతున్న విమర్శలు

వివరాలు 2లో

(మొదటిపేజీ తరువాయి)



## గణేష్ ఉత్సవాల్లో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరియాలి

ఆదేశించారు. గురువారం కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కి య, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్.ఎం, అడిషనల్ సీపీ కేజీవీ సరితతో కలిసి వినాయక ఉత్సవాలపై రెవెన్యూ, పోలీస్, కాలుష్య నియంత్రణ మండలి, వైద్య ఆరోగ్యం, అగ్నిమాపక, విద్యుత్ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు అనుమతులు, పర్యావరణానికి అనుకూలంగా ఉత్సవాలు నిర్వహించుకునేలా ఉత్సవ కమిటీలకు అవగాహన కల్పించాలన్నారు. వినాయక విగ్రహాల తయారీలో రసాయన రంగుల వాడకం వల్ల జల వనరులు కాలుష్యానికి గురవుతాయని.. వీటివల్ల జల వనరుల నాణ్యత తగ్గడంతో పాటు వృక్ష, జంతు జీవనంపై ప్రభావం కలుగుతుందన్నారు. అందువల్ల మట్టి గణపతినే పూజించి.. పర్యావరణాన్ని కాపాడుకుందాం.. అని ప్రజలను ప్రోత్సహించాలని సూచించారు. విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రదేశాల్లో ప్రజలకుగానీ ట్రాఫిక్‌కు కూడా ఆటంకాలు లేకుండా చూడాలన్నారు. వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా మాత్రమే మండపాలు ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. హై డెసిబుల్ సౌండ్ సిస్టమ్స్ వాడకుండా.. అల్లర్లు, ఘర్షణలకు అవకాశం లేకుండా ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించుకోవాలన్నారు. అగ్ని ప్రమాదాలు జరక్కుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి షార్ట్ సర్క్యూట్లకు తావు లేకుండా లైటింగ్ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఊరేగింపు, నిమజ్జనం సమయంలో శాంతిభద్రతలకు భంగం కలగకుండా చూడాన్నారు. పంచాయతీ సెక్రటరీ మొదలు ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. సమావేశంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, పీసీబీ ఈఈ పి.శ్రీనివాసరావు, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి తదితరులు పాల్గొన్నారు.

## పథకాలు ప్రజలకు చేరేలా అవగాహన



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ప్రజలకు ఉపయోగపడే కేంద్ర, రాష్ట్ర పథకాలు ప్రజలకు అవగాహన కల్పించాలన్న విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వరరావు పిలుపుమేరకు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం ఆధ్వర్యంలో గురువారం ఉదయం గవర్నర్పేట, ఐ వి పాలస్ లో ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు అధికారులు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కనీసం ఐదు నుంచి పదిలక్షల ఇళ్ళు శౌర్యశక్తితో ఉండాలని సంకల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాల మేరకు విజయవాడ సెంట్రల్ ప్రజలకు సూర్యఘర్ ద్వారా కలిగే ప్రయోజనాలను తెలపాలని, రూఫ్ ఉన్న ప్రతి ఒక్కరికి ఈ పథకం వర్తిస్తుందని, వారికి ఈ పథకంలో దరఖాస్తు చేసుకునేందుకు సహాయపడాలని, కరెంటు మీటర్ సామర్థ్యం బట్టి వారికి ఎంత విద్యుత్ కెపాసిటీ అప్లై చేసుకోవచ్చని, ఈ పథకం వల్ల విద్యుత్, డబ్బు ఆదా అవుతుందని, వారికి అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించాలని, ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం రాయితీ లభిస్తుందని, బ్యాంకు రుణ సదుపాయం వంటి లాభాల పై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం ప్రజలకు పూర్తిస్థాయిలో తెలపాలని సూర్యశక్తి ద్వారా విద్యుత్ ను మనం ఎంత ఉత్పత్తి చేయొచ్చు, వాటి ద్వారా కలిగే లాభాలు, ప్రభుత్వం కల్పించే సబ్సిడీ, వారికి ఉపయోగపడే అంశాలన్నీ వాళ్లకు అర్థమయ్యేలా అవగాహన కల్పించాలని, రీసోర్స్ పర్సన్లు, వార్డ్ వెల్ఫేర్ సెక్రెటరీలు, ప్లానింగ్ సెక్రటరీలు, సమన్వయంతో, ప్రజలకు అవగాహన కల్పించాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఫ్లోర్ లీడర్ నెలిబండ్ల బాలస్వామి, జోనల్ కమిషనర్ కే.ప్రభుదాస్, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి) పి. వెంకటనారాయణ, చీఫ్ సిటీ ప్లానర్ కే సంజయ్ రత్నకుమార్, తదితరులు పాల్గొన్నారు.

### మొదటి మొగుడు అండతో నాల్గవ మొగుడు సపోర్ట్‌తో

# ఒక్కొక్కటిగా వెలుగులోకి..

(మొదటిపేజీ తరువాయి)

**విజయవాడ క్రైం మేజర్ న్యూస్ :** ఒకరు కాదు ఇద్దరు కాదు డబ్బు ఎంతమంది వద్ద ఉంటే అంతమందిని ప్రేమించేస్తుంది. మొదటి మొగుడు అండతో నాల్గవ మొగుడు సపోర్ట్ తో కలిసి ఇప్పటిదాకా ఏడెమినిది మంది ని మోసం చేసినట్లుగా ప్రచారం జరుగుతుంది. తాజాగా నేటి దినపత్రిక సూర్య కథనంతో నిత్య ప్రేమికురాలి భాగోతాలు వెలుగులోకి వచ్చాయి. మొదటగా పరిచయం అయ్యాక డబ్బుంటే ఒకలా డబ్బులేకపోతే మరోలా వ్యవహరిస్తుందట మొదటి, మూడవ భర్తతో కూడిన ఈ మహిళా ముఠా. మొదటగా ప్రేమ గా చూడడం నెంబర్ తీసుకోవడం పొద్దు పోయే దాకా మాట్లాడడం వంటివి సాగాక బయట షికార్లు జరుపుతారు. అయితే ఈమె లా ప్రాక్టీసు చేస్తున్నట్లు అందరికీ చెప్పుకుంటుందట. అయితే పరిచయం కాస్త ప్రేమగా మారిన తర్వాత పెళ్ళి దాక వెళ్దామంటోందట. ఇంతలో కథ అల్లి నాకు ఘంటశాల లో పొలం ఉంది అది అమ్మేస్తే నాకు రెండు న్నర కోట్ల దాకా వస్తాయి. కాని అది వేరే వాళ్ల వద్ద తాకట్టులో ఉంది. అది విడిపించాలంటే 75 లక్షలు అవసరం ఉంటుంది. ఆ తర్వాత అది అమ్మేసిన మనకు రెండు కోట్ల దాకా మిగులుతుంది. పెళ్ళి తర్వాత జీవితం హ్యాపీగా ఉంటుందంటూ నమ్మబలికిందట. ఇంకేముంది బాధితులు తెలిసిన వాళ్ళ కాడ అప్పులు చేసి మరీ ఆ స్థలం విడిపించేందుకు అష్ట కష్టాలు పడ్డారట. అయితే ఇదే అదునుగా భావించిన ముఠా అందినకాడ దండుకోవడం ప్రారంభిస్తారు. వారే అన్ సెక్యూర్డ్ లోన్లు పెట్టించి వచ్చిన మొత్తం దండుకున్న తర్వాత పంచేసుకుని అతనిని దూరం చేస్తారు. ఆ తర్వాత ప్రియుడికి అనుమానం రావడంతో పంచాయితీ పోలీసుల వద్దకు చేరుతుంది. ఇంకేముంది లా ప్రాక్టీసంటూ చట్టాలు తెలుసుకున్న సదరు నిత్య ప్రేమికురాలు వీడియోలు బయటపెడతానంటూ బెదిరిస్తుందట. చాలా మందితో ఈ రకంగానే బెదిరింపులకు దిగడంతో పరువు పోతుందని గ్రహించి ఆ నిత్య ప్రేమికురాలితోనే బేరం మాట్లాడుకొని ఆమె అడిగినది ఇచ్చేసి ఆ వీడియోలను డిలీట్ చేసుకొని భారీగానే చెల్లించుకుంటున్నారట.

**పోలీసుల పాత్రమైనా అనుమానాలు ?**

తాజాగా ఈ మహిళ పెళ్ళిళ్ళ వ్యవహారం బయటపడడంతో ప్రేమ లీలలు బయటకొస్తున్నాయి. సెల్ ఫోన్ రిపేర్ చేసే వ్యక్తి నుంచి కార్పొరేటర్ కొడుకుతో పాటు బడాబాబులు ఈమె చేతిలో మోసపోయిన వారే. ఒక్కొక్కరు 50 లక్షలు పైనే చెల్లించుకున్నారని ప్రచారం జరుగుతుంది. తాజాగా కృష్ణలంక పోలీస్ స్టేషన్ లో ఈమె చేతిలో మోసపోయిన వ్యక్తి ఫిర్యాదు చేసేందుకు వెళ్ళేందుకు వెళ్ళగా చుక్కెదురైంది. ఫిర్యాదు ఇచ్చేందుకు వెళ్ళిన ఎస్ సి బాధితుడినే పోలీసులు కొట్టిన వైనం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. సదరు ఫిర్యాదు దారుడు పోలీసుల తీరుకు నిరసనగా ఎస్ సి కమిషన్ ను ఆశ్రయించాడు. ఇటీవల ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో బాధితుడి పైనే రివర్స్ కేసు పెట్టించారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ముఠాకు రాజకీయ నాయకుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని అందుకే ఇన్ని ప్రేమ వ్యవహారాలు నడుపుతున్నా ఒక్క ఫిర్యాదు కాలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ప్రేమ పేరుతో మోసాలకు పాల్పడుతున్న సదరు మహిళను కఠినంగా శిక్షించాలని బాధితులు కోరుతున్నారు. పోలీసులను ఆశ్రయించిన గతంలో ఫలితం లేదని, ప్రస్తుతం మరొకరు ఎవరు వీరి చేతిలో మోసపోకూడదని త్వరలో సిపి ని కలుస్తామంటున్నారు నిత్య ప్రేమికురాలి బాధితులు... నిత్య ప్రేమికురాలి ప్రేమ భాగోతాలు తరువాయి సంచికలో..

### హాకర్ల పొట్టకొట్టి కాంట్రాక్టర్‌కు లబ్ధి

# ఏంటి పెద్దన్న ఇదేనా న్యాయం?

**ఇంద్రకీలాద్రిపై అధికారుల తీరు పలు విమర్శలకు తావిస్తోంది. చైనా వాల్ నుంచి బ్రాహ్మణవీధి మలుపు వరకు అనధికారికంగా రోడ్డును ఆక్రమించి అడ్డగోలుగా పార్కింగ్ కాంట్రాక్టర్ భక్తులను దోచుకుంటున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాజకీయంగా పలుకబడి కలిగిన పెద్దన్న ఆశీస్సులు పార్కింగ్ కాంట్రాక్టర్‌కు పుష్కలంగా ఉండడంతో అధికారులు చూసీ చూడనట్లు వదిలేస్తుండడంతో ఏకంగా రోడ్డునే ఆక్రమించేసి భక్తులనుంచి దోపిడీకి తెరలేపాడు పార్కింగ్ కాంట్రాక్టర్...**



**ఇంద్రకీలాద్రి మేజర్ న్యూస్ :** ఇంద్రకీలాద్రి కొండ దిగువన కనకదుర్గ నగర్ ఎదురు స్థలం శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం కు చెందుతుంది. శీనా నాయక్ దుర్గగుడి కి ఈవో గా బాధ్యతలు స్వీకరించాక ఈ ప్రదేశంలో వ్యాపారాలు నిర్వహిస్తున్న హాకర్లను తొలగించారు. పార్కింగ్ కు ఇబ్బంది ఎదురవుతున్న దృష్ట్యా ఈ స్థలం ను పార్కింగ్ కు కేటాయించాలని నిర్ణయించారు. ఇంకేముంది ఈ సమాచారం పార్కింగ్ కాంట్రాక్టర్ చెవిన పడింది. ఏకంగా చైనా వాల్ వద్ద ఏ వాహనం రాకుండా భారీ కేడ్లు ఏర్పాటు చేసి మరీ టిక్కెట్ కొట్టడం ప్రారంభించారు. మొదట్లో అధికారులు అభ్యంతరం చెప్పడంతో రంగంలోకి దిగిన పెద్దన్న దుర్గగుడి అధికారులతో మాట్లాడడంతో పార్కింగ్ కాంట్రాక్టర్ దోపిడీకి గ్రీన్ సిగ్నల్ లభించింది. ఆషాఢ మాసం నుంచి ప్రారంభించగా దేవస్థానానికి రూపాయి బిల్ల కూడా కట్టడం లేదు. అయితే కొంతమంది కాంట్రాక్టర్లు చైనా వాల్ నుంచి బ్రాహ్మణ వీధి మలుపు వరకు పార్కింగ్ ఇస్తే నెలకు రెండు మూడు లక్షలు ఇస్తామని అధికారులకు లిఖిత పూర్వకంగా కోరినా పాత కాంట్రాక్టర్ వైపు మొగ్గుచూపడం పలు అనుమానాలకు తావిస్తోంది. సదరు కాంట్రాక్టర్ ఒక్కో కార్ కు 50 రూపాయలు బైక్ కి పది రూపాయలు టెంపో కి వంద రూపాయలు చొప్పున వసూలు చేసి అందినకాడ దండుకుంటున్నా దుర్గగుడి ఈవో శీనానాయక్ పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. బయట నుంచి విమర్శలు పెరగడంతో పార్కింగ్ కాంట్రాక్టర్ కు డబ్బులు ఎంత కడతారో చెప్పాలి అని రెండు నెలల తర్వాత నోటీసులు ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. పాత కాంట్రాక్టర్ కు ఘాట్ రోడ్డు కొండపైన, కనకదుర్గా నగర్ లో మాత్రమే పార్కింగ్ కాంట్రాక్ట్ ఇవ్వడంతో విస్తరణ అంశాన్ని కాంట్రాక్టర్ కు ఇచ్చిన బైలా లో పొందుపరచలేదు. అయినా అనధికారికంగా దోచుకుంటున్న పట్టించుకోకపోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. మరోవైపు ఉచితంగా పార్కింగ్ కాంట్రాక్టర్ కు వసూలు చేస్తుండడంతో చైనా వాల్ నుంచి బ్రాహ్మణవీధి మలుపు వరకు టెండర్ పిలిస్తే అమ్మవారి ఆదాయానికి ఏమాత్రం గండి పడకుండా మరింత ఆదాయం పెరుగుతుందని భక్తులు అంటున్నారు. చూడాలి దుర్గగుడి ఈవో శీనా నాయక్ ఈ వ్యవహారంపై ఏ విధంగా స్పందిస్తారనేది...

## మంత్రి జనార్దన్ రెడ్డితో రోడ్ల పరిస్థితులపై చర్చించిన ప్రభుత్వ విప్ సౌమ్య



**నందిగామ, ఆగస్టు 21, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెలగపూడి సచివాలయంలోని ఐదవ బ్లాక్‌లో రాష్ట్ర రహదారులు, భవనాలు (ఆర్%ౘ%బి) శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి ని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే శల తంగిరాల సౌమ్య కలిశారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని రహదారుల పరిస్థితులను మంత్రికి వివరించి, రోడ్ల విస్తరణ పనులను త్వరగా పూర్తి చేయాలని కోరారు. తంగిరాల సౌమ్య నియోజకవర్గ ప్రజల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా నందిగామ నుంచి పొక్కునూరు వరకు, గండేపల్లి రోడ్ల విస్తరణ (వైడింగ్) పనులపై ప్రస్తావించారు. ఈ రోడ్లు ప్రస్తుతం దయనీయ స్థితిలో ఉన్నాయని, వీటిని త్వరితగతిన పూర్తి చేయడం ద్వారా ప్రజలకు సౌకర్యం కల్పించవచ్చని విన్నవించారు. అలాగే, నియోజకవర్గంలోని ఇతర రహదారుల మరమ్మతులు, నిర్వహణ వంటి అంశాలపై చర్చించారు.మంత్రి జనార్దన్ రెడ్డి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య విన్నపాలను సానుకూలంగా స్వీకరించి, రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని తెలియజేశారు. రాష్ట్రంలో రహదారుల నెట్‌వర్క్‌ను మెరుగుపరచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఈ దిశగా అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశం రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల రవాణా సమస్యలను పరిష్కరించడంలో ముఖ్యమైన అడుగుగా భావిస్తున్నారు.

# ఆటో మోటార్ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై ఉద్యమిస్తాం..

## ఆటో మోటార్ ట్రాన్స్పోర్ట్ రాష్ట్ర కార్మిక సంఘాలు



**విజయవాడ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఫ్రీ బస్సు పథకాన్ని అమలు చేస్తూ, ఆటో మోటార్ కార్మికులకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయక పోవడాన్ని ఆటో, మోటార్ ట్రాన్స్పోర్ట్ సంఘాల రాష్ట్ర నాయకులు ఖండించారు. ట్రాన్స్పోర్ట్ కార్మికుల పట్ల ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ గురువారం విజయవాడ ప్రెస్ క్లబ్‌లో జరిగిన ప్రెస్ మీట్ లో ప్రగతిశీల ఆటో మోటారు వర్కర్స్ ఫెడరేషన్, ఐఎఫ్‌టియు నుండి కె పోలారి, దాది శ్రీనివాసరావు, ఎం శంకర్, ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్, సిఐటియు నుండి కె దుర్గారావు, ఏపీ తెలుగు నాడు డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్, టిఎన్టీయూ నుండి ఎం ఆదిబాబు, ఎం సుబ్రహ్మణ్యం, బి ఆంజనేయులు, విజయవాడ ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్, ఏఐసిసిటియు నుండి ఎం ఈశ్వర్, ఆర్ వి చిన్నబాబు, సి ఎస్ ప్రసాద్, హెచ్ఎంసి మినీ ట్రక్స్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ నుండి ఆషిఫ్ భాష తదితరులు పాల్గొన్నారు.

నాయకులు మాట్లాడుతూ 14 నెలలు గడిచినా ఆటో మోటార్ కార్మికులకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయకుండా చంద్రబాబు ప్రభుత్వం మంత్రుల సబ్ కమిటీ పేరుతో కాలయాపన పద్ధతులను అనుసరించడం అన్యాయమన్నారు. తక్షణం ప్రతి డ్రైవర్ కి ఏడాదికి 15000 రూపాయిలు, జీవో నెంబర్ 21 రద్దు, సాధికారత బోర్డు ఏర్పాటు వంటి ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఫ్రీ బస్సు పథకం కారణంగా ఉపాధి కోల్పోతున్న ఆటో మోటార్ కార్మికులకు పెన్షన్ రూపంలో సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. అన్ని ఆటో మోటార్ సంఘాల నాయకత్వాలతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మీటింగ్ ఏర్పాటు చేయించి హామీలతో పాటు ఇతర సమస్యల పరిష్కారం కోసం మాట్లాడే అవకాశం వారం రోజుల్లో కల్పిస్తామని టిఎన్టీయూ నాయకులు చెప్పారు. తాము కూడా ఈ ఐక్య ఆందోళనలో భాగస్వామ్యం అవుతామని ప్రకటించారు. ఈ పరిస్థితుల్లో వారం రోజుల్లో అటువంటి సమావేశం జరుగుతుందని ఆశిస్తూ అలా జరగని పక్షంలో అన్ని సంఘాలు సమిష్టిగా రాష్ట్ర వ్యాపిత ఐక్య ఆందోళనలు చేపట్టాలని నిర్ణయించాయి. ఈ లోపుగా ఆయా సంఘాలు తమ తమ పద్ధతుల్లో పోరాట కార్యక్రమాలు చేపడతాయని కూడా ప్రకటించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఆటో మోటారు కార్మిక సంఘాలతో సమావేశం నిర్వహించి, ఆటో మోటారు డ్రైవర్లకు న్యాయం చేకూర్చాలని డిమాండ్ చేశారు. ఈ నెల 28 లేదా 29 తేదీలలో మరోసారి సమావేశమై రాష్ట్ర వ్యాపిత పోరాట కార్యక్రమాలకు రూపకల్పన చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో నాయకులు డి శ్రీధర్ బాబు, పి రఫీ, ఎస్కె వలీ, ఎస్ రమణ తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిపై విష ప్రచారం చేయడం హాస్యాస్పదం

**ఏ కొండూరు, మేజర్ న్యూస్ :** అమరావతిపై విష ప్రచారం చేయడం హాస్యాస్పదంగా ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి షేక్ ఫైజాన్ పేర్కొన్నారు. మండలంలోని చీమలపాడు గ్రామంలో ఆయన మాట్లాడుతూ మన రాష్ట్రం తోపాటు ఇతర రాష్ట్రాల్లో కూడా వర్షాలు కారణంగా వరద నీరు రావడం సహజమన్నారు. ఎగువన ఉన్న ప్రాంతంలో వరద నీరు లోతు ప్రాంతంలో ఉన్న కృష్ణానది ప్రవాహ ప్రాంతాల్లో రావడం అక్కడ నుంచి సముద్రంలో కలవటం ఆనవాయితీ అన్నారు. ఈ వరద ప్రవాహం కొన్ని లక్షల క్యూసెక్కుల నీళ్లు తగ్గుతూ పెరుగుతూ ఉంటుందని ఈ విషయం కూడా తెలియని వైఎస్ఆర్సిపి నాయకులు కొంతమంది అమరావతి మునిగిపోతుంది అని ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. మీరు ఆరోజు కృష్ణా బ్యారేజీ పడవలతో ఢీ కొట్టి అడ్డంపెట్టిన చెక్కుచెదరకుండా ఎంత వర్షం వచ్చినా ఎంత వరద వచ్చినా ఆగినటువంటి అమరావతి ఈరోజు మునుగుతుంది అనటం హాస్యస్పదంగా ఉందన్నారు. 52 వేల కోట్లతో అమరావతి నిర్మాణం జరుగుతుందని అమరావతి నిర్మాణం చూసి ఓర్వలేకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హాస్యాస్పదమైన వ్యాఖ్యలు చేయడం సరైనది కాదన్నారు. మీకు మొదటి నుండే అమరావతి రాజధానిగా ఉండటం ఇష్టం లేదని మూడు రాజధానులు నాటకాలు ఆడినటువంటి మీరు ఈరోజు అమరావతి మీద ప్రేమ చూపటం చాలా విడ్డూరంగా ఉందని తెలిపారు. మీరు ఎన్ని విష ప్రచారాలు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారధ్యంలో అమరావతి రాజధాని పూర్తి చేసి ప్రజలకు అందించడానికి కృషి చేస్తూనే ఉంటారన్నారు. ఈ కూటమి ప్రభుత్వం ఉన్నంతవరకు ప్రజలు మన పక్షాన



ఉన్నంతవరకు అమరావతి రాజధానిని ఎవ్వరూ కూడా కదిలించే ప్రసక్తే లేదన్నారు.

### అనధికార లేఔట్లకు, ప్లాట్లకు

# చట్టబద్ధ గుర్తింపు పొందే అరుదైన అవకాశం



**నందిగామ, ఆగస్టు 21, మేజర్ న్యూస్:** పురపాలక సంఘ పరిధి లోని అనధికార లేఔట్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన యజమానులు, అలాగే అభివృద్ధి దారులు గమనించవలసినది ఏమనగా, లేఔట్ల క్రమబద్ధీకరణ పథకం (ఎల్. ఆర్.ఎస్. 2020) ద్వారా ప్రభుత్వం మరొక అవకాశమును ప్రకటించిన నేపథ్యంలో పూర్వపు పథకానికి కొనసాగింపుగా సవరణలతో కూడిన జీవో నెం. 134, తేదీ 26.07.2025 ప్రకారం ఈ పథకం మళ్లీ అమలులోకి వచ్చింది. ఈ పథకం ద్వారా పట్టణ ప్రాంతాలలో గల అనధికార లేఔట్లకు, ప్లాట్లకు చట్టబద్ధ గుర్తింపు పొందే అరుదైన అవకాశం కల్పించబడింది. క్రమబద్ధీకరణ చేయడం వల్ల మీ ప్లాట్ లకు శాశ్వత చట్టబద్ధ గుర్తింపు లభిస్తుంది. తద్వారా భవిష్యత్తులో ఇళ్ల నిర్మాణ అనుమతులు, బ్యాంకు రుణాలు సైతం సులభంగా పొందవచ్చు. మీ ఆస్తుల మార్కెట్ విలువ రెట్టింపు అవుతుంది. మీ ఆస్తి ప్రభుత్వ, మున్సిపల్ రికార్డుల్లో అధికారికంగా నమోదవుతుంది. క్రమబద్ధీకరణ జరగని యెడల ఇళ్ళ నిర్మాణానికి అనుమతులు నిరాకరించబడతాయి. బ్యాంకు రుణాలు, పురపాలక సంఘం ద్వారా లభించే మౌలిక సదుపాయాలు లభించవు, భవిష్యత్తులో మీ ఆస్తి అధికారిక గుర్తింపు కోల్పోతుంది. పెనాల్టీ చార్జీలు 14 శాతం లో 50 శాతం డిస్కౌంట్ ప్రభుత్వ ఆదేశాలు అమలులోకి వచ్చిన 90 రోజుల్లోగా దరఖాస్తు చేసుకుంటే, పై రాయితీ వర్తిస్తుంది. సదరు అనధికార లేఔట్లలో మీ యొక్క ప్లాటు 30.06.2025 తేదీ లోపు రిజిస్ట్రేషన్ జరిగి ఉండాలి. పైన పేర్కొన్న పథకం విషయంలో ఏమైనా సందేహాలు ఉన్నచో నందిగామ పురపాలక సంఘ పట్టణ ప్రణాళికా విభాగం వారిని సంప్రదించవలసినదిగా కోరడమైనది. అర్హత కలిగిన ప్లాట్ల యజమానులు తక్షణమే ఆన్లైన్ ద్వారా కానీ, స్వయంగా కానీ, లేదా మున్సిపల్ కార్యాలయం ద్వారా దరఖాస్తులు సమర్పించవలసినదిగాను, ఈ ప్రత్యేక రాయితీలను ఉపయోగించుకొని మీ యొక్క ప్లాట్లను చట్టబద్ధం చేసుకొనవలసినదిగా నందిగామ పురపాలక సంఘ కమిషనర్ జి.లోవరాజు ఒక ప్రకటనలో తెలిపారు.



## జుజ్జవరం పిఎసిఎస్ బాధ్యతలు చేపట్టిన నూతన పాలకవర్గం

**పామర్రు ఆగస్టు 21 మేజర్ న్యూస్ :** పామర్రు మండల పరిధిలోని జుజ్జవరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. గురువారం పిఎసిఎస్ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపి వారిని అభినందించారు. అలాగే రైతులకు చేదోడు వాదోడుగా ఉంటూ వారి ఆర్థిక అభివృద్ధికి సహకరించాలని సూచించారు. సహకార సంఘం నూతన చైర్మన్‌గా జోగి గంటలయ్య, పాలకవర్గ సభ్యులుగా జుజ్జువరపు యోహాన్, చెరుకూరి మాలతి లు బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, పార్టీ సీనియర్ నాయకుడు గొట్టిపాటి లక్ష్మీదాసు, పామర్రు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జన్ను శోభన్ బాబు, పెద్ద సంఖ్యలో రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఈటీవీ నెట్‌వర్క్‌తో సామ్‌సంగ్ టీవీ ప్లస్ భాగస్వామ్యం




**విజయవాడ మేజర్ న్యూస్ :** ఈనాడు టెలివిజన్ (ఈటీవీ నెట్‌వర్క్) నుండి నాలుగు కొత్త ఛానళ్లను తన పెరుగుతున్న కంటెంట్ పోర్ట్‌ఫోలియోకు జోడి స్తున్నట్లు భారతదేశంలో ప్రకటనల మద్దతు గల ఉచిత స్ట్రీమింగ్ టీవీ(ఫాస్ట్) సర్వీస్ సామ్‌సంగ్ టీవీ ప్లస్ ప్రకటించింది. ఈ భాగస్వామ్యం సామ్‌సంగ్ టీవీ ప్లస్ 150 కంటే ఎక్కువ వేగవంతమైన ఛానెల్‌ల బలమైన కేటలాగ్‌ను సుసంపన్నం చేస్తుంది. భారతీయ వినియోగదారులకు అద్భుతమైన కొత్త శ్రే ణి అధిక నాణ్యత, వైవిధ్యభరిత కంటెంట్‌ను అందిస్తుంది. భారతదేశంలోని అగ్రగామి ప్రసార సంస్థలలోఒకటైన ఈటీవీ నెట్‌వర్క్. శాటిలైట్, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా పనిచేస్తుంది. అందులో విస్తృతమైన కంటెంట్ లైబ్రరీలో వార్తలు, సంగీతం, యువతకు ప్రాధాన్యం ఇచ్చే వినోదం, కామెడీ ఉన్నాయి. ఇది గత రెండు దశాబ్దాలుగా విభిన్న నేపథ్యాల ప్రేక్షకులను అలరిస్తోంది.

## మొక్కజొన్న పంట కోసం గోద్రేజ్ ఆగ్రోవెట్ కొత్త కలుపు మందు 'అషిటక'



**విజయవాడ మేజర్ న్యూస్ :** ప్రముఖ వైవిధ్యభరితమైన వ్యవసాయ, వ్యాపార సంస్థల్లో ఒకటైన గోద్రేజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ (గోద్రేజ్ ఆగ్రోవెట్), మొక్కజొన్న పంటతో పాటుగా వచ్చే కలుపు మొక్కలను నివారించటం కోసం ప్రత్యేకంగా కొత్త కలుపు మందును విడుదల చేసినట్లు వెల్లడించింది. ఐఎస్కె జపాన్ సహకారంతో అభివృద్ధి చేయబడిన ఈ నూతన కలుపు మందును 'అషిటక' పేరిట మార్కెట్లోకి తీసుకువచ్చింది. భారతదేశంలోని మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సవాలు అయిన గడ్డి, వెడల్పాటి ఆకులు గల కలుపు మొక్కలను సమర్ధవంతమైన రీతిలో నియంత్రించేం దుకు తీసుకువచ్చిన ఒక వినూత్న పరిష్కారం ఇది. అషిటకను 2 నుండి 4 ఆకుల కలుపు దశలో వినియోగిస్తే, మెరుగైన రీతిలో కలుపు నియంత్ర ణను అందించగలదు. ఈ ఆవిష్కరణ సందర్భంగా గోద్రేజ్ ఆగ్రోవెట్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సీఈఓ రాజవేలు ఎన్.కె. మాట్లాడుతూ, మొక్కజొన్న దిగుబడిని మెరుగుపరచడానికి, రైతులకు లాభదాయకతను పెంచడానికి శక్తివంతమైన పరిష్కారాన్ని అందించే దిశగా వేసిన ఒక ముందడుగుగా అషిటక విడుదల నిలుస్తుందని అన్నారు.

## టీడీపీ కార్యకర్త బండారు దుర్గారావు ఘన నివాళులర్పించిన యువ నాయకులు గద్దె క్రాంతి



**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** 18వ డివిజన్ రాణి గారితోటకు చెందిన టీడీపీ కార్యకర్త బండారు దుర్గారావు ఇటీవల చనిపోగా గురువారం అతని పెద్దకర్మ కార్యక్రమానికి టీడీపీ నాయకులు గద్దె క్రాంతి కుమార్ హాజరై దుర్గారావు చిత్రపటానికి పూలమాల వేసిన నివాళులర్పించారు. దుర్గారావు కుటుంబ సభ్యులు గద్దె క్రాంతి పరామర్శించి రూ. 10 వేలు ఆర్థిక సాయం చేయడం అందజేశారు. భవిష్యత్ కాలంలో కూడా దుర్గారావు కుటుంబానికి తెలుగుదేశం పార్టీ, గద్దె రామమోహన్ కుటుంబం అండగా ఉంటుందని గద్దె క్రాంతి భరోసా ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షులు వేముల దుర్గారావు, పగడాల వెంకటేశ్వర్ రెడ్డి, పిరు బాబు, అంబటి కాశి, మర్రి వెంకటరమణ, వేల్పుల విజయ్, ఉపతల రాంబాబు, ఉపతల కాశి, వేముల వాసుతారక్, అలజంగి అప్పారావు, కళ్యాణ్ కిషోర్ పాల్గొన్నారు.

## పిఎసిఎస్ సభ్యుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**పెదపారుపూడి ఆగస్టు 21 మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పాములపాడు పిఎసిఎస్ సభ్యుడు రాజబోయన నాగేశ్వరరావు మృతి చెందగా కుటుంబ సభ్యులకు మట్టి ఖర్చుల నిమిత్తం సంఘం తరపున రూ.10,000 లు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ మేరకు గురువారం పిఎసిఎస్ అధ్యక్షుడు కాటూరి నాగ వెంకట కృష్ణారావు, కార్యదర్శి పి.కుమారి, సభ్యులు నాగేశ్వరరావు స్వగృహానికి వచ్చి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## చవితి ఉత్సవాలకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

### గన్నవరం సీఐ శివప్రసాద్




**గన్నవరం, ఆగస్టు 21, మేజర్ న్యూస్ :** వినాయక చవితి ఉత్సవాలను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా నిర్వహించేందుకు పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారని గన్నవరం సీఐ శివప్రసాద్ తెలిపారు. గన్నవరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మీడియా సమావేశం నిర్వహించి ఆయన వివరాలు వెల్లడించారు. జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర్ ఆదేశాల మేరకు, డీఎస్పీ చలసాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినాయక చవితి భద్రతా ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా సీఐ శివప్రసాద్ మాట్లాడుతూ గణేష్ మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పనిసరిగా డీఎస్పీ అనుమతి తీసుకోవాలని, ఆన్లైన్‌లో అప్లై చేయాలని సూచించారు. విగ్రహం పెట్టే చిరునామా, ఎత్తు, పూజలు నిర్వహించే రోజులు, నిర్వాహకుల వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని స్పష్టం చేశారు. ఐదు అడుగులకంటే ఎక్కువ ఎత్తైన విగ్రహాలు పెట్టరాదని స్పష్టం చేశారు. గణేష్ మండపాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భారీ డీజే సౌండ్ వాడకాన్ని తగ్గించి, సాంప్రదాయ వాయిద్యాలతో కార్యక్రమాలు జరపాలని కోరారు. ఇతర మతస్థులకు ఇబ్బంది కలగకుండా ఉత్సవాలను నిర్వహించాలని సూచించారు. పర్యావరణ కాలుష్యం తగ్గించుకునేందుకు మట్టి విగ్రహాలను ఉపయోగించాలని ప్రజలను కోరారు. ఉత్సవాలను శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలతో ఉంటారని సీఐ శివప్రసాద్ అన్నారు.

## శివాలయంలో అన్న సంతర్పణ




**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మాస శివరాత్రిని పురస్కరించుకుని శివాలయంలో అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో 4వేల మంది భక్తులకు అన్న అన్నసంతర్పణ నిర్వహించారు. గురువారం స్థానిక రాజరాజేశ్వరి సహిత రాజశేఖర్ స్వామి వారి దేవస్థానంలో (శివాలయం ) లో స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. స్వామివారిని అన్నాభిషేకంలో అలంకరించారు. భక్తులు భారీగా తరలివచ్చి సామూహికంగా లింగాష్టకం పారాయణం, లలితా స్తోత్ర నామ పారాయణం చేసి స్వామివారిని దర్శించుకుని తీర్థ అన్న ప్రసాదాలు స్వీకరించారు. గత ఎనిమిది సంవత్సరాలుగా ప్రతినెల మాస శివరాత్రికి క్రమం తప్పకుండా ఆలయ అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను ఆలయ కార్యనిర్వహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు పర్యవేక్షించారు.

## పైడూరుపాడు సొసైటీ త్రిసభ్య కమిటీ ప్రమాణస్వీకారం



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** పైడూరుపాడు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పి.ఏ.సి.ఎస్) త్రిసభ్య కమిటీ ప్రమాణస్వీకారం గురువారం జరిగింది. సొసైటీ చైర్మన్ గా దాసన నాగవర్ధనరావు, సభ్యులుగా చప్పుడి వెంకటరావు, రాతల వెంకటేశ్వరరావులు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేడీసీసీబీ చైర్మన్ నెట్టెం రఘురాం, మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు త్రిసభ్య కమిటీని అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ డిజిటలైజేషన్ తో సొసైటీల ద్వారా పారదర్శకంగా సేవలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. వ్యవసాయ అనుబంధ రుణాల మంజూరులో సొసైటీల పాత్ర కీలకమన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యాల మేరకు రైతులకు విశేష సేవలందించాలని వారికి సూచించారు. రాజకీయాలకు అతీతంగా సొసైటీ సభ్యులకు రుణాలు, పథకాలు అందజేయాలని సూచించారు. రైతులకు రాయితీపై ప్రభుత్వం నుంచి మంజూరు అయ్యే ఎరువులు, విత్తనాలు, ఇతరత్రా సేవలు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు అన్నదాతలకు, సొసైటీ సభ్యులకు విశేష సేవలందించాలని వారికి సూచించారు. రైతులకు సకాలంలో ఎరువులు, పురుగుమందులు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకునే విధంగా వారిని ప్రోత్సహించాలన్నారు.రైతులకు అందుబాటులో వుంటూ అత్యుత్తమ సేవలను అందిస్తూ ప్రభుత్వానికి కూడా మంచిపేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి రైతు బజార్లో గుడ్డ సంచల కౌంటర్లను ఏర్పాటు చేయండి





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ప్లాస్టిక్ రహిత నగరంగా విజయవాడను ఉంచేందుకు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం, ప్రతి రైతుబజార్లో గుడ్డ సంచుల కౌంటర్లను ఏర్పాటు చేయాలని అన్నారు. గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా ఏపీఐఐసీ కాలనీ రైతు బజార్, మహానాడు రోడ్డు, లోయోలా కాలేజ్ రోడ్డు, డెంటల్ కాలేజ్ రోడ్డు ప్రాంతాలన్నీ క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత నగరంగా విజయవాడ ను ఉంచాలనే లక్ష్యంతో ప్రతి రైతు బజార్లో స్వయం సహాయక బృందాలు తయారు చేసిన గుడ్డ సంచులను అమ్మే కౌంటర్లను ఏర్పాటు చేయాలని, అలా చేయటం వల్ల ఒకవైపు ప్లాస్టిక్ రహిత పర్యావరణహితమైన వస్తువులను అమ్మటమే కాకుండా స్వయం సహాయక బృందాలను ఆర్థికంగా బలోపేతం చేసినట్టు ఉంటుందని కమిషనర్ అన్నారు. లోయోలా కాలేజ్ రోడ్డులో పేరుకుపోయిన వ్యర్థాలను గమనించి వ్యర్థాలను ఎప్పటికప్పుడు ఎందుకు తొలగించలేదని కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యర్థాలు తరలించేందుకు వాహనాలన్ని అందుబాటులో ఉంచాలని, రిపేర్ లో ఉన్న వాహనాలను మరమ్మతులు చేయించి అందుబాటులోకి తీసుకురావాలని, ప్రతిరోజు వ్యర్థాలను కచ్చితంగా తీయాలని, ప్రధాన రహదారుల్లో కంపాక్టర్ బిన్స్ లను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ప్రతిరోజు ఇంటి వద్దనే వ్యర్థాల సేకరణ జరగాలని, సేకరించిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ కి తరలించాలని, నగర ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వ్యర్థాల నిర్వహణ జరగాలని అధికారులను ఆదేశించారు. మహానాడు రోడ్డులో ఔట్ఫాల్ డ్రైన్ ని పరిశీలించి, డ్రైన్ లో నీరు నిలిచి ఉండకూడదని నిరంతరాయంగా వెళ్లేటట్టు చర్యలు తీసుకోవాలని, అందుకు పట్టణ ప్రణాళిక వారి మార్కింగ్లను అనుసరిస్తూ, ఆక్రమణలను తొలగిస్తూ, డ్రైన్‌లో నీరుపారుదల చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. నగరంలో మొక్కల శాతంలో పెంచమని కమిషనర్ ఆదేశించగా, ఆదేశాలకు అనుగుణంగా డెంటల్ కాలేజ్ రోడ్డులో అమర్చిన పూల మొక్కలను పరిశీలించి, నగరంలో మొక్కల శాతను మరింత పెంచి నగర సుందరీకరణలో మొక్కలను కూడా ఉపయోగించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ యూ సి డి పి వెంకటనారాయణ, పర్యవేక్షణ ఇంజనీర్ పి. సత్యనారాయణ, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్, సిడిఓ ఉమామహేశ్వరి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ గోపాలకృష్ణ నాయక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

# ఎడ్లంక గ్రామాన్ని పరిరక్షించండి..

### మంత్రి వంగలపూడి అనితకు విజ్ఞప్తి చేసిన తెలుగుదేశం నేత బొబ్బా గోవర్ధన్



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** కృష్ణానది వరదల కారణంగా ఏళ్లుగా కోతకు గురైతూ ప్రస్తుతం గ్రామమే కనుమరుగయ్యే పరిస్థితికి చేరుకున్న అవనిగడ్డ మండలం పాత ఎడ్లంక గ్రామాన్ని కాపాడాలని తెలుగుదేశం నేత బొబ్బా గోవర్ధన్ రాష్ట్ర హోమ్, విపత్తు నివారణ నిర్వహణ శాఖా మంత్రి వంగలపూడి అనితకు విజ్ఞప్తి చేశారు. గురువారం సాయంత్రం అమరావతిలో మంత్రి అనితను కలసిన గోవర్ధన్ గడచిన వారంలో మూడు పర్యాయాలు తెలుగుదేశం బృందం గ్రామంలో పర్యటించి అక్కడి పరిస్థితులను వీడియో, ఫొటోల రూపంలో సేకరించి గ్రామం ఎదుర్కొంటున్న తీవ్రమైన కోత సమస్యను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. గడచిన ఏడు సంవత్సరాల కాలంగా తరచుగా వచ్చిన భారీ వరదల కారణంగా పదుల సంఖ్యలో ఇళ్లు నదిలో కలిసిపోయాయని, అక్కడి ప్రజల జీవనానికి ఎంతగానో ఉపకరించే వందలాది ఎకరాల భూమి నదీ పాతానికి గురైందని వినతి పత్రంలో వివరించడంతో పాటు గడచిన కొద్ది సంవత్సరాలుగా వివిధ పత్రికల్లో, న్యూస్ ఛానళ్లలో వచ్చిన కథనాలను ఉటంకించారు.. ఎన్నో ఏళ్లుగా తాము ఈ సమస్యను పరిష్కరించాలని ప్రజలతో కలసి స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులను, అధికారులను కలసి కోరుతూ వస్తున్నామని ఆయన వివరించారు.. ఈ సంవత్సరం కొత తీవ్రత అధికంగా ఉందని, కేవలం పది రోజుల వ్యవధిలోనే ఎడ్లంక దీవి పొడవునా దాదాపు పది మీటర్ల మేర భూమి నదిలో కలిసి పోయిందని, స్థానిక అధికారులు కళ్లముందే కొన్ని ఇళ్లు నదిలో కలసి పోయాయని, ఇదే పరిస్థితి కొనసాగితే రాబోయే కొద్ది రోజుల్లోనే ఎడ్లంక గ్రామం పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం ఉందని బొబ్బా గోవర్ధన్ మంత్రి అనితకు వివరించారు. పరిస్థితి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని స్వయంగా ఈ సమస్యను పరిశీలించి అక్కడి ప్రజలకు తక్షణ రక్షణ కల్పించడంతో పాటు శాశ్వత పరిష్కారం కోసం డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఎడ్లంక గ్రామస్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై మంత్రి వంగలపూడి అనిత సానుకూలంగా స్పందించినట్లు గోవర్ధన్ తెలిపారు.

# రైతులకు పారదర్శకంగా మెరుగైన సేవలందించండి



**జి.కొండూరు మేజర్ న్యూస్:** రైతులకు పారదర్శకతతో కూడిన కూడిన మెరుగైన సేవలు అందించాలని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదేర్కొన్నారు. విజయవాడ రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లిలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పి.ఏ.సి.ఎస్) త్రిసభ్య కమిటీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం గురువారం జరిగింది. సొసైటీ చైర్మన్ గా ధూళిపాళ్ల రమేష్, సభ్యులుగా బడుగు ఏడుకొండలు, గర్నేపూడి జమలయ్యలు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం నూతనంగా నిర్మించిన పి.ఏ.సి.ఎస్ భవనాన్ని కూడా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షులు, కేడీసీసీబీ చైర్మన్ నెట్టెం రఘురాం, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు త్రిసభ్య కమిటీని అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గంలో తన హయాంలో 21 సొసైటీలకు నూతన భవనాలు నిర్మించినట్లు పేర్కొన్నారు. పి.ఏ.సి.ఎస్ లు గ్రామీణ ఆర్థికవ్యవస్థలో ముఖ్యమైన భాగంగా మారుతున్నాయన్నారు. కంప్యూటరీకరణ, డిజిటలైజేషన్ వంటి ఆధునికీకరణతో బ్యాంకింగేతర సేవలు, ప్రభుత్వ పథకాల అమలుకు సొసైటీలు అవుట్లెట్లుగావ్యవహరిస్తున్నాయన్నారు. రైతులకు రుణాలు, ఎరువులు, విత్తనాలు, తదితరాలన్ని సరఫరా చేస్తున్నాయన్నారు. సొసైటీని ఆర్థికంగా మరింత బలోపేతం చేయాలని కమిటీ సభ్యులకు సూచించారు. సొసైటీల ద్వారా రుణాలు పొందే రైతుల్లో 95 శాతం మంది చిన్న, సన్నకారు రైతులేనన్నారు. రైతులకు సకాలంలో వ్యవసాయ రుణాలు మంజూరు చేయాలన్నారు. గ్రామీణ బ్యాంకింగ్, బ్యాంకింగేతర సేవలు, వ్యవసాయ ఇన్పుట్లు వంటి ఎన్నో అవసరాలకు సొసైటీలు సహాయంగా వ్యవహరిస్తున్నాయన్నారు. రైతులకు, సంఘ సభ్యులకు ఏ సమస్య వచ్చినా వెంటనే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటూ, కూటమి ప్రభుత్వానికి మంచిపేరు తేవాలని సూచించారు. స్థానికులు, రైతులు, సంఘ సభ్యులు కేడీసీసీబీ చైర్మన్ రఘురాంకు, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదుకు, ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గణపతి విగ్రహాల ఏర్పాటు అధికారుల అనుమతి తప్పనిసరి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** వినాయక చవితిని పురస్కరించుకుని గ్రామాలలో ఏర్పాటు చేసే చవితి పందిళ్లు,విగ్రహాలకు అధికారుల అనుమతులు తప్పని సరి అని అవనిగడ్డ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి యువకుమార్, ఎస్ ఐ కే శ్రీనివాసులు స్పష్టం చేశారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన వినాయక చవితి మండపాల కమిటీ నిర్వాహకుల సమావేశంలో వారు గణేష్ విగ్రహాల ఏర్పాటుపై పలు సూచనలను ఇచ్చారు. విగ్రహాలు ఏర్పాటు చేసే ఆయా కమిటీలు గ్రామస్తులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవడం వల్ల ప్రతి విగ్రహం ఏర్పాటుకు ఆన్లైన్ లో నంబర్ / క్యూ ఆర్ కోడ్ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. విగ్రహాలను ప్రభుత్వ స్థలాల్లో ఏర్పాటు చేసిన యెడల గ్రామ పంచాయతీ అనుమతులు తీసుకోవాలని, ప్రవేటు స్థలాల్లో ఏర్పాటుచేస్తే సంబంధిత స్థల యజమాని నుండి లెటర్ తీసుకోవాలని తెలిపారు. విగ్రహాల ఏర్పాటు సమయంలో అవసరమైన భద్రతా ఏర్పాట్లను కూడా ఏర్పాటు చేసుకోవాలని ఆయా కమిటీలకు ఆయన సూచించారు. మండపాలు ఏర్పాటు సమయంలో విద్యుత్ వైర్లకు దగ్గరగా లేకుండా విశాలమైన ప్రదేశాలలో విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని, కరెంటు స్తంభాల నుండి జంపర్ వేసి కరెంటును వినియోగించకూడదని, ఈ విషయంలో విద్యుత్ శాఖ ఏఈ నుండి లెటర్ తీసుకోవాలని సూచించారు. వినాయక నిమజ్జనం సమయంలో ఎలాంటి పరిస్థితుల్లోనూ డీజేకి అనుమతి లేదని ఆయన స్పష్టం చేశారు. చవితి పందిళ్లు, మండపాల దేవుడి పాటలు తప్ప సినిమా పాటలను



పెట్టకూడదని, డీజేలను అనుమతి లేదని, నిబంధనలను అధిగమించిన కమిటీలపై తప్పనిసరిగా చర్యలు తీసుకోనున్నట్లు వివరించారు. రాత్రి సమయాల లో మండపాలలో బంగారం, నగదు వంటి విలువైన వస్తువులు ఉంచరాదని, కమిటీ నిర్వాహకులలో ఒకరు రాత్రి సమయాలలో ఖచ్చితంగా నిద్రించాలని తెలిపారు. దీంతోపాటు ఊరేగింపు తేదీ, సమయం కచ్చితంగా పోలీసులకు తెలియపరచడం వల్ల అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. వినాయక చవితి పేరుతో చందాలు నిర్బంధంగా వసూలు చేయడం గాని మరి ఏదైనా అల్లర్లకు పాల్పటడడం గానీ చేసినట్లు తమ దృష్టికి వస్తే ఖచ్చితంగా చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.

# వినాయక చవితి కమిటీలకు గుడ్లవల్లేరు పోలీసుల నియమాలు

**గుడ్లవల్లేరు ఆగస్టు 21 మేజర్ న్యూస్:** గుడ్లవల్లేరు పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో గణేష్ నవ రాత్రి ఉత్సవాలు నిర్వహించేవారు పూర్తి బాధ్యతతో కూడిన కమిటీ ఏర్పాటు చేసుకోవాలని గుడ్లవల్లేరు ఎస్ఐ ఎన్ వి వి సత్యనారాయణ కోరారు. తదనంతరం పందిళ్ళు పబ్లిక్ ప్రదేశాల్లోనైతే పంచాయతీ, స్వంత స్థలాల్లోనైతే స్థల యజమాని అనుమతులు తప్పనిసరని తెలిపారు. అలాగే ప్రజలకు, ట్రాఫిక్ కు ఎలాంటి ఆటంకాలు కలుగజేయరాదని, పోలీస్ స్టేషన్ ద్వారా డీఎస్పీ అనుమతితో మైకులు, సౌండ్ బాక్సులు మాత్రమే పెట్టుకుని, ప్రజలకు ఇబ్బంది లేకుండా సౌండ్ వుండాలని, పందిళ్ళు, నిమజ్జన ఊరేగింపుల్లో డీజేలకు అనుమతి లేదన్నారు. రాత్రి 8 గంటల తర్వాత ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించకూడదని, హుండీలు విలువైన వస్తువులకు పూర్తి బాధ్యత కమిటీదేనని, విద్యుత్ కనెక్షన్ కొరకు విద్యుత్ అధికారులు నుండి అనుమతులు పొంది, షార్ట్ సర్క్యూట్లకు తావులేకుండా లైటింగ్ పెట్టుకోవాలని సూచించారు. ఇతర మతాలకు, ప్రార్ధన మందిరాలకు ఇబ్బంది కలిగించకూడదని, విభేదాలు రాకుండా శాంతి కమిటీ ఏర్పాటు చేసుకోవాలని, సాంస్కృతిక కార్యక్రమాలు పేరిట అశ్లీల నృత్యాలు రికార్డింగ్ డాన్సులు, కొజ్జా మేళములు జరిపినట్లయితే తగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు. అలాగే బలవంత చందాలు వసూలు చేస్తే కేసులు నమోదు చేస్తామని, భక్తులు ఇబ్బంది పడకుండా క్యూ లైన్లు బారికేడ్లు ముందుగానే పెట్టుకోవాలని, అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిమజ్జనం ఊరేగింపు సమయంలో మద్యం సేవించడం, శాంతి భద్రతలకు భంగం కలిగించడం చేయరాదని, అతిక్రమిస్తే చర్యలుంటాయన్నారు. ఊరేగింపు తేదీ, ఊరేగింపు కార్యక్రమాలు వివరాలు, ఉపయోగించే వాహనాలు, డ్రైవర్ల రికార్డులు, ఆధార్ కాపీలు పోలీసు వారికి ముందస్తుగా యివ్వాలన్నారు. అదేవిధంగా గ్రామాల్లో కూడళ్ల వద్ద మండపాలను ఏర్పాటు,



నియమాలు అన్ని తప్పకుండా పాటిస్తామని నోటరీ చేసి స్టేషన్ లో ఇవ్వాలని, అల్లర్లు ఘర్షణలకు అవకాశం ఇవ్వకుండా ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని ఎస్ఐ సత్యనారాయణ కోరారు.



## కరకట్ట రక్షణ పనులను పరిశీలించిన టీడీపీ శ్రేణులు

**కోడూరు మేజర్ న్యూస్ :** కృష్ణా నదికి వరద వస్తున్న నేపథ్యంలో ఇరిగేషన్ శాఖ వారి ఆధ్వర్యంలో కృష్ణ నది కరకట్ట రక్షణ పనులు కొనసాగుతు న్నాయి. గురువారం ఉల్లిపాలెం గ్రామ సమీపంలో కరకట్ట బలహీనంగా ప్రదేశంలో ఇరిగేషన్ అధికారులు చేపట్టిన రక్షణ పనులను కోడూరు మండల టీడీపీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు స్థానిక పార్టీ శ్రేణులతో కలిపి పరిశీలించారు. ఈ సందర్భంగా వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో కోడూరు,ఉల్లిపాలెం విశ్వనాథపల్లి, పిట్టలంక, అవుట్ పాల్స్ స్లూయిజ్ లవద్ద నుంచి వరద నీరు ఎగువకు రాకుండా ఇసుక మూటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ టౌన్ అధ్యక్షులు పూతబోయిన శ్రీనివాసరావు, పిల్లి మల్లికార్జునరావు, వేములపల్లి రాజేష్, విశ్వనాథపల్లి పిఏసిఎస్ అధ్యక్షులు తోట సాంబయ్య, కాగిత ప్రసాద్, కొక్కిలిగడ్డ జాన్ విల్సన్, గోగినేని సోమశేఖర రావు పాల్గొన్నారు.

# వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తీసుకోవాలి

**జగ్గయ్యపేట, ఆగస్టు 21,మేజర్ న్యూస్ :** చిల్లకల్లు పోలీస్ స్టేషన్ల పరిధిలో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించే కమిటీ వారికి ముఖ్య సూచనలు తెలియజేస్తున్నామని చిల్లకల్లు ఎస్సై టి.సూర్య శ్రీనివాస్ తెలిపారు. చిల్లకల్లు పోలీస్ స్టేషన్ల పరిధిలోని వివిధ పట్టణ/ గ్రామాలలో గణేష్ నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆయా ప్రాంతాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసుకుని ఉత్సవాలు నిర్వహించదలచిన వారు ముందస్తుగా కమిటీని ఏర్పాటు చేసుకోవాలి.ఆ కమిటీ వారిదే పూర్తి బాధ్యత అని గుర్తించాలి.పబ్లిక్ ప్రదేశాలలో విగ్రహాలు ఏర్పాటు చేయువారు సంబంధిత మున్సిపాలిటీ/పంచాయితీ వారి అనుమతి తీసుకోవాలి. సొంత స్థలాలలో గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసేవాళ్లు అట్టి స్థలానికి సంబంధించిన యజమాని అనుమతి తప్పనిసరిగా పొందవలెను.



విగ్రహాలు ఏర్పాటు చేయు ప్రదేశాలలో ప్రజలకు గాని ట్రాఫిక్ గాని ఎటువంటి ఆటంకాలు కలగజేయరాదు. పోలీస్ స్టేషన్ ద్వారా డీఎస్పీ వద్ద అనుమతి తీసుకుని మాత్రమే మైకులు సౌండ్ బాక్స్ లు వంటివి పెట్టుకోవాలి. ప్రజలు ఎవరు ఇబ్బంది పడకుండా సౌండ్ పెట్టాలి. డీజేలు వంటి వాటికిఅనుమతి ఉండదు. గమనించాలి. రాత్రి 10 గంటల తర్వాత ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించ కూడదు. మండపంలో హుండీలు విలువైన వస్తువులు పెట్టుకున్న ఎడల వాటి పూర్తి బాధ్యత కమిటీ వారే తీసుకోవాలి. విద్యుత్ కనెక్షన్ నిమిత్తం విద్యుత్ అధికారులు నుండి అనుమతులు తప్పనిసరిగా పొందాలి ఎటువంటి షార్ట్ సర్క్యూటలకు తావు ఇవ్వకుండా లైటింగ్ వంటివి పెట్టుకోవాలి.ఇతర మతాల వారికి గాని ప్రార్ధన మందిరాలకు గాని ఇబ్బంది కలగకుండా చూసుకోవాలి. విభేదాలకు చోటు ఇవ్వకుండా శాంతి కమిటీలు ఏర్పాటు చేసుకోవాలి. సాంస్కృతిక కార్యక్రమాలు పేరిట అశ్లీల నృత్యాలు రికార్డింగ్ డాన్సులు, కొజ్జా మేళములు వంటివి జరిపినట్లయితే తగిన చట్టమైన చర్యలు తీసుకొనబడును. బలవంతంగా ఎవరినైనా చందాలు వసూలు చేస్తే చట్ట ప్రకారం కేసు నమోదు చేసి చర్యలు తీసుకొనబడును.మండపానికి వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా క్యూ లైన్లు బారికేడ్లు వంటివి ముందుగానే పెట్టుకోవాలి.ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.ఊరేగింపు సమయంలో నిమజ్జనం చేయడానికి వెళ్ళు సమయంలో మద్యం వంటివి సేవించకుండా శాంతిభద్రతలకి భంగం కలిగించడం వంటివి చేయరాదు. అటువంటివారిని గుర్తించి వారిపై తగు చర్యలు తీసుకొనబడును. ఊరేగింపు తేదీ, ఊరేగింపులో పెట్టదలిచిన కార్యక్రమాలు వివరాలు ముందుగానే పోలీస్ వారికి తెలియజేసి ఊరేగింపులో ఉపయోగించే వాహనాలు డ్రైవర్ల రికార్డులు ఆధార్ కాపీలు పోలీసు వారికి ఇవ్వవలెను.

## బుడమేరులోని అడ్డంకులు తొలగింపు



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు గురువారం రామవరప్పాడు పంచాయతీ పరిధిలోని శ్రీరామ్ కాలనీ వద్ద బుడమేరు లోని అడ్డుగా ఉన్న పైపును తొలగించారు ఇంజినీరింగ్ అధికారులు. నగరంలో బుడమేరు నీరు అంతరాయం లేకుండా ప్రవహించేందుకు విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం బుడమేరు చిట్టచివరి వరకు ఎటువంటి అంతరాయం లేకుండా అడ్డంకులను తొలగించాలని ఆదేశించగా రామరప్పాడు పంచాయతీ పరిధిలో గల శ్రీరామ్ కాలనీ వద్ద ఉన్న పైపును తొలగించి బుడమేరు నీటి ప్రవాహంలో ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నారు.

## మోపిదేవి పిఎసిఎస్ చైర్మన్‌గా పరుచూరి బాధ్యతలు



**మోపిదేవి మేజర్ న్యూస్ :** మోపిదేవి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్‌గా పరుచూరి శ్రీనివాస రావు పూర్తి బాధ్యతలు స్వీకరించారు. గురువారం సొసైటీ కార్యాలయంలో చైర్మన్‌గా పరుచూరి శ్రీనివాసరావు, త్రీ సభ్య కమిటీ సభ్యులుగా కారుమూరి ప్రసాద్, కొలుసు శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. మండలంలోని రైతులకు దీర్ఘ-స్వల్పకాలిక రుణాలను సకాలంలో అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఖరీఫ్ సీజన్లో అధికారుల సమన్వయంతో ఎరువుల కొరతను అధిగమించేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. సంఘ సభ్యులకు రైతులకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

## గరిమెళ్ళ వారి వివాహ రిసెప్షన్ వేడుకల్లో ఎమ్మెల్యే



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** కవులూరు గ్రామానికి చెందిన గరిమెళ్ళ వారి వివాహ రిసెప్షన్ వేడుకల్లో మై లవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు పాల్గొన్నారు. జి.కొండూరు మండ లంలోని కవులూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు గరిమెళ్ళ శ్రీనివాసరావు కుమారుడు రాకేష్ వివాహం, జ్యోతి తో జరిగింది. ఇబ్రహీంపట్నం మండలంలోని గుంటుపల్లిలోని సి.ఏ కన్వెన్షన్లో వారి వివా హ రిసెప్షన్ వేడుక బుధవారం రాత్రి జరిగింది. ఈ వివాహ రిసెప్షన్ వేడు కలలో పాల్గొన్న మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కె.కొత్తపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఆటలు వస్తువులు పంపిణీ చేసిన పోసాడపు రత్న గోపాల్



**మోపిదేవి మేజర్ న్యూస్ :** మోపిదేవి మండలంలోని కె.కొత్తపాలెం పిఏసిఎస్ అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా పూషడపు రత్న గోపాల్( జనసేన మోపిదేవి మండల అధ్యక్షులు) సుమారుగా 7 వేల రూపాయలతో ( సాఫ్ట్ బాల్ గ్లోవ్స్, సాఫ్ట్ బాల్స్, జావలిన్స్, షాట్ పట్, డిస్క్ లు ) వివిధ రకాల క్రీడా పరికరాలను కె.కొత్తపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గండు కృష్ణ ప్రసాద్‌కి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, జనసేన గ్రామ అధ్యక్షులు మత్తి వంశీ నీటి సంఘం అధ్యక్షులు మత్తి నాగమల్లేశ్వరరావు శివ కోటయ్య మండలి రమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు గరికిపాటి మారుతి పూషడపు రత్న గోపాల్‌కి కృతజ్ఞతలు తెలిపారు.



## మినుముల దొంగలను పట్టుకున్న పోలీసులు

**పామర్రు ఆగస్టు 21 మేజర్ న్యూస్ :** ఈ నెల నాలుగో తేదీన పామర్రు జరిగిన మినుముల దొంగతనం కేసుకు సంబంధించి దొంగలను అరెస్ట్ చేసినట్లు పామర్రు ఎస్సై వి రాజేంద్రప్రసాద్ తెలిపారు. గురువారం పామర్రు స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం ఆయన వివరాలను వెల్లడించారు. ఈనెల 4వ తేదీన పామర్రుకు చెందిన ఊటుకూరి వీర వెంకట సత్య నారాయణ మినుముల దుకాణంలో రెండు లక్షల రూపాయల విలువచేసే 20 క్వింటాళ్ల మినుములు చోరీకి గురయ్యాయి. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు. సీసీటీవీ ఫుటేజ్, సెల్ టవర్ కాల్ డేటాలను పరిశీలించి నిందితులను గుర్తించామన్నారు. పామర్రుకు చెందిన నంబూరి శివరామకృష్ణ, శాఖమూరి మనోజ్ కుమార్, యలవర్తి గోపికృష్ణ అనే ముగ్గురు వ్యక్తులు చోరీ చేసినట్లు గుర్తించమన్నారు. మచిలీపట్నం - విజయవాడ జాతీయ రహదారిలో ఫ్లై ఓవర్ వద్ద మినుములను కారులో రవాణా చేస్తుండగా ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశామన్నారు. వారి వద్ద నుండి 20 క్వింటాళ్ల మినుములు,ఎపి 39డబ్ల్యుఇ7961నంబర్ గల దోస్త్ వ్యాన్, ఎపి40సిబి9487 నంబర్ గల ఎర్టిగా కారు, 2 లక్షలు విలువచేసే 40 బస్తాల సాయి మినపగుళ్ళు స్వాదీన పరచుకుని వారి ముగ్గురిని అరెస్ట్ చేసి, రిమాండ్కి తరలించామని ఎస్ఐ రాజేంద్రప్రసాద్ తెలిపారు.

## పుట్లమ్మ సత్రం ట్రస్ట్ బోర్డు పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం



**పామర్రు ఆగస్టు 21 మేజర్ న్యూస్ :** పామర్రు టౌన్ శ్రీ బొమ్మారెడ్డి పెద్దబుల్లయ్య అలియాస్ వెంకటరెడ్డి పుట్లమ్మ సత్రం నూతన ట్రస్ట్ బోర్డ్ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవములో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొని సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. గురువారం సత్రం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ట్రస్ట్ బోర్డు చైర్మన్గా ఆరుమళ్ళ గంగాభవాని, సభ్యులుగా పరిసే రాంబాబు, చిన్నం సుబ్రహ్మణ్యేశ్వరమ్మ, పామర్తి నాగమల్లేశ్వరరావు, చామర్తి సుధాకర్, కోలపల్లి అంజిబాబు, పెందుర్తి నాగశిరోమణి, రొంపిచర్ల విశాలాక్షి, వడ్లాది పావని లు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కుమార్ రాజా వారిని అభినందించి సత్కరించారు. చైర్మన్ పాలకవర్గ సభ్యులు ప్రజల మనోభావాలు దెబ్బ తినకుండా సత్రం ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గొట్టిపాటి లక్ష్మీదాసు, పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల కష్టాలకు అండగా ఎమ్మెల్యే వసంత



**రెడ్డిగూడెం, ఆగస్టు 21, మేజర్ న్యూస్:** ప్రజల సంక్షేమం కోసం, ప్రజల కష్టాలకు అండగా ఎల్లప్పుడూ ముందుండే మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సహాయ సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్)చెక్కులు, గురువారం రెడ్డిగూడెం మండల తెలుగుదేశం కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షులు సుబ్బారెడ్డి, 32 మంది లబ్ధిదారులకు 18,43,388 రూపాయలు చెక్కులను అందజేశారు. ఈ ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు శాసనసభ్యులు కృష్ణ ప్రసాద్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సీతారాంపురంలో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా

**రెడ్డిగూడెం, ఆగస్టు 21, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో పంచాయతీ మోటర్లు తరచూ మురాయించడంతో గ్రామస్తులు నీటి కొరకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో పంచాయతీ సర్పంచ్ బాణావతి ప్రశాంతి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. పంచాయతీ మోటార్లకు ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్ తరచూ మరమ్మతులకు గురవుతుందని విద్యుత్ అధికారులు త్వరితగతను స్పందించడం లేదని విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వలన ప్రజలకు నీటి సరఫరా అంతరాయం కలుగుతుందన్నారు. విద్యుత్ అధికారులు త్వరితగదను స్పందించి మరమ్మత్తులకు గురైన ట్రాన్స్ఫార్మర్లకు మరమ్మత్తులు చేసి నీటి సరఫరాకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

# కోసూరు దేవాలయాల్లో చోరీ..







**మొవ్వ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కోసూరు గ్రామంలో పలు దేవా లయాల తాళాలు పగలగొట్టి స్వామివార్ల వెండి ఆభరణాలతో పాటు హుండీ లోని నగదు అపహరణకు గురి కావడంతో గ్రామస్తులు ఆందోళనకు గురవు తున్నారు. సేకరించిన వివరాల ప్రకారం కోసూరు గ్రామంలోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ సంతాన వేణుగోపాల స్వామి, శ్రీ కోదండ రామా లయం, శ్రీ వినాయక దేవాలయం, గంగానమ్మ తల్లి గుడి తాళాలు పగలగొట్టి 9 కేజీల వెండి ఆభరణాలతో పాటు స్వామివారి చటారులు, హుండీలోని నగదు దొంగలు దోచుకెళ్లారు. దీంతో కోసూరు గ్రామం ఉలిక్కిపడింది. ఈ సంఘటనపై పామరు సి ఐ వి సుభాకర్, కూచిపూడి ఎస్సై తన సిబ్బందితో సంఘటన స్థలాన్ని పరిశీలించి పరిశీలించారు. అలాగే మచిలీపట్నం నుంచి క్లూస్ టీం, డాగ్ టీంలు వచ్చి పరిసరాలంతా పరిశీలించాయి. అనంతరం దేవాలయాల నిర్వాహకులను సీఐ సుభాకర్, ఎస్సై కేవిన్ విశ్వనాథ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## సముద్రపు వేటలో ప్రమాదాలు నివారించడానికి మరిన్ని పటిష్ట ఏర్పాట్లు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సముద్రపు వేటలో మత్స్యకారులు ప్రమాదాల బారిన పడకుండా కూటమి ప్రభుత్వం మరింత పటిష్ట ఏర్పాటు చేస్తూ వారి సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తుందని కృష్ణా జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ అన్నారు. గురువారం బోటు యజమానులకు ఆయన కానూరు పంచాయతీలోని సారంగి పాలెం గ్రామంలో ఆయన ట్రాన్స్ ప్లాండర్లను అందజేశారు. సముద్రపు వేట చేయు 40 మంది బోటు యజమానులకు ఒకొక్కటి 35000/- రూపాయల విలువ చేసే అవంటెల్ కంపెనీ కి చెందిన ట్రాన్స్పాండర్ లను అందజేసారు. ఈ సందర్భంగా 'గోపు' మాట్లాడుతూ మత్స్య కారుల జీవన భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ ఈ కార్యక్రమాన్నీ చేపట్టామన్నారు.ఈ ట్రాన్స్పాండర్ల అమరిక వల్ల మత్స్య కారులు మరింత ధైర్యంగా సముద్రంలో చేపల వేటకు సురక్షితంగా వెళ్లవచ్చని, ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే మత్స్య కారుల సంక్షేమం, వారికి మెరుగైన సేవలు అందించడానికి చిత్తశుద్ధితో పనిచేస్తోందని అన్నారు. పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరరావు, మత్స్య శాఖ నాయకులు బండి వీరస్వామి, సాగర్ మిత్రశ్రీ నవ్య బోటు యజమానులు పీతా ఏడుకొండలు, పెదసింగు సుబ్రమణ్యం, కొక్కిల్లిగడ్డ గోపాల కృష్ణ, శేరు భార్గవ్, పెదసింగు ఏడుకొండలు, పాల్గొన్నారు.





## వాకలమ్మవారి దేవస్థాన అభివృద్ధికి మరింత కృషి చేస్తా

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మంగినపూడి లో వేంచేసి ఉన్న వాకలమ్మ అమ్మవారి దేవస్థాన అభివృద్ధికి మరింత మెరుగైన సేవలు అందిస్తానని, దేవస్థానం నూతన చైర్మన్ గా ఎన్నికైన మెండు భానుమూర్తి అన్నారు. తనని మంత్రి కొల్లు రవీంద్ర, బందరు ఎంపీ వల్లభనేని బాలసౌరి వాకలమ్మ అమ్మవారి దేవస్థానం చైర్మన్ గా ఎంపిక చేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దేవస్థాన అభివృద్ధికి పాటుపడతానని, మచిలీపట్నం, మంగినపూడి చుట్టుపక్కల ప్రాంతాలలో ఎంతో ప్రసిద్ధిగాంచిన వాకలమ్మ అమ్మవారి దేవస్థాన చైర్మన్ గా తాను ఎన్నిక కావడం పూర్వజన్మ సుకృతం అన్నారు. తనతోపాటు సభ్యులుగా చేబోయిన సత్యనారాయణ, శ్రీపతి గురు నాగేంద్ర రావు, తాత అలివేలు, తలారి సుబ్బమ్మ, భీమవరపు రంగమ్మ, చిన్నం వీరమ్మ ఎంపిక కావడం జరిగిందని మీడియాకు నూతన చైర్మన్ మెండు భానుమూర్తి తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులతో కలిసి చైర్మన్ వాకాలమ్మ అమ్మవారి దేవస్థానంలో ప్రమాణస్వీకారం చేశారు. తాను, తన కమిటీ సభ్యులు సమిష్టిగా శ్రీవాకలమ్మ అమ్మవారి దేవస్థాన అభివృద్ధికి పాటుపడుతామని భానుమూర్తి తెలిపారు.

# ఆడపిల్లలపై ఏ విధమైన వేధింపులు చేసిన మోక్ష చట్టం కఠినంగా పనిచేస్తుంది




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం లేడీ యాంప్తుల్ ప్రభుత్వ బాలికల ప్రభుత్వ కళాశాలలో మచిలీపట్నం కమ్యూనికేషన్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున 50 వేల రూపాయలు ఖరీదు చేసే స్టూడెంట్స్ గుర్తింపు కార్డులను సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కొల్లు జ్ఞాన సాయి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా జ్ఞాన సాయి మాట్లాడుతూ కళాశాల మేనేజ్మెంట్ కమిటీ కార్యదర్శిగా కొల్లు శ్రీనివాసరావు గత పది సంవత్సరాలుగా అనేక రకాలుగా విద్యార్థులకు ప్రోత్సాహంగా బహుమతులు అందజేస్తూ గత ఐదు సంవత్సరాలుగా గుర్తింపు కార్డులు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు ఆడపిల్లలు బాగా చదివి ఎదగాలని జ్ఞాన సాయి అన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన లంకెశెట్టి బాలాజీ మాట్లాడుతూ మహిళల హక్కుల పరిరక్షణ కోసం వాళ్ళు చట్టాలు ఉన్నాయని ఆడపిల్లలు ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలని అన్నారు 18 సంవత్సరాలు లోపు ఆడపిల్లలపై ఏ విధమైన వేధింపులు పాడిచేసిన మోక్ష చట్టం కఠినంగా పనిచేస్తుందని అందులో జీవిత ఖైదు వరకు శిక్షలు ఉన్నాయని తెలియజేశారు జిల్లా జడ్జి స్థాయి గల ప్రత్యేక న్యాయమూర్తి ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ మోక్ష కోతులు విచారణ చేస్తున్నారని తెలియజేశారు ఆడపిల్లలు సెల్ఫోన్లకు టీవీలకి దూరంగా ఉండాలని చదువుపై దృష్టి కేంద్రీకరించాలని బాలాజీ అన్నారు అపరిచితులతో మాట్లాడడం గాని చాటింగు ఫేస్బుక్లో పరిచయాలు పెంచుకోవడం మంచిది కాదని అన్నారు భారతదేశ అత్యున్నత పదవిలో ఉన్న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మో కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ ఆదర్శం కావాలని అన్నారు ఆడపిల్లలు ఆత్మవిశ్వాసం కోల్పోకూడదు అని అన్నారు. కృష్ణాజిల్లాలో ఏకైక మహిళా బాలికల జూనియర్ కళాశాల గత ఏడాది రాష్ట్రస్థాయిలో రెండవ స్థానంలో ఉందని రాబోయే రోజులలో మొదటి స్థానానికి ఎదగాలని బాలాజీ అన్నారు ఉన్నత విద్యా అర్హతలు కలిగిన అధ్యాపకులు కళాశాలలో పాఠాలు బోధించడం వలన ఎందరో ఉన్నతమైన స్థానానికి దిగారని అన్నారు భారతదేశంలో మేధావులు అందరూ ప్రభుత్వ పాఠశాల నుంచి వచ్చిన వారిని బాలాజీ అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ పిఎస్జిఎన్ లక్ష్మి మాట్లాడుతూ లేడంతులు కళాశాలలో 9 కోర్సులలో విద్యను అందిస్తున్నామని ప్రభుత్వప రంగా యూనిఫారంలో మధ్యాహ్న భోజన పథకం టెస్ట్ పుస్తకాలు నోటు పుస్తకాలు ఉచితంగా అందించడం జరుగుతుందని ఎంసెట్ మెటీరియల్ కూడా ఉచితంగా అందిస్తున్నట్లు ఉన్నతమైన విద్యను అందిస్తున్నామని ప్రిన్సిపాల్ లక్ష్మి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి లంకిశెట్టి అనాధ బాబు అధ్యాపకులు విజయశ్రీ సుందర్ లక్ష్మి కిరణమై సాయి దాసుల్తానా తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో గృహ నిర్మాణాలను వేగవంతం చేసి లబ్ధిదారులకు ఎప్పటికప్పుడు బిల్లుల పైకం చెల్లించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశం మందిరంలో జిల్లాలో గృహ నిర్మాణాల పురోగతి, స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర, దివ్యాంగ పింఛనుదారుల అప్పీళ్లు, విద్యార్థులకు ఆధార్ బయోమెట్రిక్, కౌశలం సర్వే, స్వామిత్వా సర్వేపై నియోజకవర్గాలు, మండలాల ప్రత్యేక అధికారులు, క్షేత్రాధికారులతో సమావేశం నిర్వహించి సుదీర్ఘంగా సమీక్షించారు. గృహ నిర్మాణంలో జిల్లా చాలా వెనుకబడి ఉందని అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 10,007 గృహాలు నిర్మించాలన్నది లక్ష్యం కాగా ఇప్పటివరకు 3,966 గృహాలు పూర్తిచేసి 40% సాధించారని, మిగిలిన 6,041 గృహాలను సత్వరమే పూర్తి చేసేందుకు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా గత జూలై నెల సమావేశం నుండి ఇప్పటివరకు 2,498 గృహాలను పూర్తి చేయాలని లక్ష్యం పెట్టుకున్నప్పటికీ కేవలం 363 గృహాలను మాత్రమే పూర్తి చేశారన్నారు. అందులో పైకప్పు స్థాయి నుండి రూఫ్ క్యాస్టింగ్ స్థాయి వరకు 318 ఇల్లు మాత్రమే చేరుకున్నాయన్నారు. ఈ దశలో ఎందుకు ఆలస్యం జరుగుతుందని, సమస్యలు ఏమున్నాయని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం గృహ నిర్మాణాల లబ్ధిదారుల ప్రయోజనం కోసం ప్రస్తుతం ఒక సంవత్సరం పొడిగించిందని వచ్చే మార్చి 31వ తేదీ లోగా గడువు ముగిస్తున్నందున ఆలోగా ఈ పథకం ఎటువంటి పరిస్థితుల్లోనూ పూర్తి చేయాలన్నారు. పురోగతి ఇదే విధంగా ఉంటే సగం లోనే ఆగిపోయి డబ్బులు చెల్లించకపోయే అవకాశం ఉందని హెచ్చరించారు. గృహ నిర్మాణాల పురోగతిపై అధికారులు సరైన శ్రద్ధ చూపడం లేదని ఇకనైనా అందరూ కలిసికట్టుగా సమన్వయంతో కృషిచేసి నిర్ణీత లక్ష్యాలను సాధించాలన్నారు. మరల వచ్చే సెప్టెంబర్ నెల 4 వ తేదీన సమావేశం నిర్వహిస్తామని ఆలోగా నిర్ణీత లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు.దివ్యాంగుల పింఛన్లు పొందని వారిఅప్పీళ్లు పరిశీలించాలి. జిల్లాలో ప్రస్తుతం ఉన్న 2.36లక్షల పింఛన్లలో 4,332 దివ్యాంగుల పింఛనుదారులకు 40 శాతం లోపల వికలత్వం ఉన్నందున అనర్హులుగా గుర్తించి ఈ ఆగస్టు నెలలో వారికి పింఛన్లు ఇవ్వలేదన్నారు. వారు పింఛను తిరిగి పునరుద్ధరించాలని కోరుతూ మీ కోసం లోను, క్షేత్రస్థాయిలో మరలా దరఖాస్తు చేసుకుంటున్నారని వారందరికీ సదరం ప్రత్యేక డ్రైవ్ పై అవగాహన కలిగించాలన్నారు. జిల్లాలో మచిలీపట్నం, గుడివాడ, అవనిగడ్డ ఆసుపత్రులలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పర్యవేక్షకులు, ఆసుపత్రి సేవల జిల్లా సమన్వయకర్త సంయుక్తంగా ఈనెల 25 వ తేదీ వరకు దివ్యాంగుల వికలత్వంపై పునః పరిశీలన కార్యక్రమం జరుగుతోందన్నారు. ఈ విషయమై ఎంపీడీవోలు వ్యక్తిగత శ్రద్ధ తీసుకొని దివ్యాంగుల పింఛను ఈ ఆగస్టు నెలలో రానివారికి ఒక నోటీసు ద్వారా తెలియజేసి ఈ అవకాశాన్ని వారు సద్వినియోగం చేసుకునేలా చొరవ చూపాలన్నారు. ఈ నెల 4 వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా అన్ని చోట్ల చేపట్టాలని, ముఖ్యంగా వర్షాలు పడుతున్న



దృష్ట్యా మురికి కాలువలు శుభ్రంగా ఉండాలని, పూడికలు తొలగించాలని, దోమలు వృద్ధి చెందకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఫాగింగ్ చేపట్టాలని, సామాజిక, బహిరంగ మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచాలని సూచించారు. జలవనరులు కలుషితం కాకుండా పర్యవేక్షించాలని మంచినీటి నాణ్యతను పరీక్షించాలని,పాఠశాలల్లో పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఒక కంట్రోల్ విభాగాన్ని ఏర్పాటు చేసి స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని పర్యవేక్షించాలన్నారు.

**విద్యార్థులకు 2 సార్లు ఆధార్ బయోమెట్రిక్ చేయించాలి**

జిల్లాలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు 2 సార్లు బయోమెట్రిక్ వేయించాలని, మొదటిసారి 5 నుంచి 15 సంవత్సరాల లోపు, రెండోసారి 15 సంవత్సరాల పైబడి చేయించాలని లేనిపక్షంలో వారికి ప్రభుత్వం నుండి ప్రయోజనాలు అందే అవకాశం లేదన్నారు. ముఖ్యంగా కొందరు విద్యార్థులు రెండవసారి ఆధార్ బయోమెట్రిక్ చేయించుకోకపోవడంతో నీట్ గాని, జే ఈ ఈ పరీక్షలకు దరఖాస్తు చేసుకోవడానికి వీలు లేకుండా పోయిందన్నారు. విద్యాశాఖ షెడ్యూల్ ప్రకారం ఆధార్ అప్డేషన్ చేయాలన్నారు.

**కౌశలం సర్వే పూర్తి చేయాలి:** వర్క్ ఫ్రం హోం కౌశలం సర్వే అప్డేషన్ జిల్లాలో 20 శాతం మాత్రమే పూర్తి అయిందని మిగిలిన సర్వే కూడా సత్వరమే పూర్తి చేయాలన్నారు.స్వామిత్వ సర్వే త్వరగా పూర్తి చేయాలి.జిల్లాలో స్వామిత్వ భూమి రికార్డుల అప్డేషన్ సర్వే 251 గ్రామాల్లో పూర్తయిందని, మిగిలిన గ్రామాల్లో కూడా ప్రత్యేక శ్రద్ధ వహించి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సర్వే పూర్తయితే గ్రామాల్లో భూతగాదాలు ఉండవన్నారు. ఈ విషయమై క్షేత్రస్థాయి అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించాలన్నారు.

ఈ సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ అధికారి ఎస్ వెంకట్రావు,డ్వామా, డిఆర్డిఏ, మెప్మా,ఐసిడిఎస్ పీడీలు శివప్రసాద్, హరిహరనాథ్, సాయిబాబు, ఎంఎన్ రాణి, డిపిఓజె అరుణ, జడ్పీసీఈఓ కే. కన్నమ్మ నాయుడు, డిప్యూటీ సీఈవో ఆనందకుమార్, జిల్లా పశుసంవర్ధక మత్స్యశాఖ అధికారులు చిన్న నరసింహులు, నాగరాజా, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శివరాం ప్రసాద్, మార్కెటింగ్ ఎడి నిత్యానందం, డిటిడబ్ల్యుఓ ఫణి ధూర్జటి,జిల్లా పర్యాటక అధికారి రామలక్ష్మణ్, డిఐసి జిఎం ఆర్ వెంకటరావు, పలువురు ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, గృహ నిర్మాణ సంస్థ ఈఈ, డీఈఈ ఏఈ లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యను అందించడమే లక్ష్యం

**నందిగామ, ఆగస్టు 21, మేజర్ న్యూస్:** పట్టణం పలోటి గ్లోబల్ స్కూల్లో నందిగామ డివిజన్లో 7 మండలాల ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కు ఎన్టీఆర్ జిల్లా డిఇఓ యూ, వి. సుబ్బారావు ఆధ్వర్యంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇఓ సుబ్బారావు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యాబోధన చేయాలని పేర్కొన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యను అందించడమే కాకుండా క్రమశిక్షణతో ఉండే విధంగా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ఫలితాలు వచ్చేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. మిడ్ డే మీల్స్ పిల్లలకు అందించే విషయంలో పరిశీలించాలని కోరారు. వెనుకబడిన పదో




తరగతి విద్యార్థులకు సమీక్ష నిర్వహించాలని సూచించారు. అనంతరం పలోటి స్కూల్ ఫాదర్ కరస్పాండెంట్ బాలజోజి రెడ్డి డీఈవో ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ శంకర్ డివైఈవో సాంబశివరావు, ప్రధాన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ డీకే బాలాజీని ఘనంగా సన్మానించిన ఏపీ యోగాసభ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఉత్తమ ఐఏఎస్ అవార్డు పొందడం రాష్ట్రానికి, జిల్లాకు గర్వకారణమని ఏపీ యోగాసభ మచిలీపట్నం యోగా గురువులు ఘంటసాల గురునాథ్ బాబు పేర్కొన్నారు.గత నెలలో ముస్సోరిలో ఐఏఎస్ మిడ్ క్యారియర్ శిక్షణకు వెళ్ళి నాలుగు వారాలు విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకుని జిల్లాకు విచ్చేసిన ఆయన గురువారం తెల్లవారుజామునే యధావిధిగా నగరంలోని గాంధీ నగర్ ఉదయపు నడక మిత్ర మండలి భవనంలో యోగా శిక్షణ తరగతుల్లో పాల్గొన్నారు.ఐఏఎస్ శిక్షణా కార్యక్రమాలలో అన్ని విభాగాల్లో ఓవరాల్ గా విజయం సాధించిన కృష్ణా జిల్లా కలెక్టర్ డికె బాలాజీకి ఉత్తమ ఐఏఎస్ అధికారి గా అవార్డు లభించింది.ఈ సందర్భంగా యోగా గురువులు ఘంటసాల గురునాథ్ బాబు, వారి సతీమణి యోగ గురువులు మహాలక్ష్మి, మద్దాల చింతయ్య, శీలం రమేష్, వడ్డీ శ్రీనివాస్ పలువురు యోగ సభ్యులు జిల్లా కలెక్టర్ ను అభినందించి శాలువాలు, నేతి మిఠాయిలు, పుష్పగుచ్చాలు, తలపాగా, మొక్కలతో ఘనంగా సత్కరించారు.జిల్లా కలెక్టర్ అందరికీ స్ఫూర్తిదాయకంగా, ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. అనంతరం జిల్లా కలెక్టర్ డీ కే బాలాజీ మాట్లాడుతూ నిరంతర యోగ సాధన వలన ఈ అవార్డు సాధించగలిగానని తెలిపారు. తనకు ముస్సోరీలో ఇదివరకు పాల్గొన్న శిక్షణలో కంటే ఈసారి శిక్షణ తనకెంతో సులభంగా ఉందన్నారు. యోగా వలన మానసిక ప్రశాంతతతో పాటు యోగ ఆసనాలు, ప్రాణాయామాలు



ఇదివరకే చేయడం వలన శిక్షణలో వాటిని తానెంతో సునాయసంగా చేయగలిగానన్నారు.కొండలను సైతం ఎలాంటి అలసట లేకుండా ఎక్కగలిగానని,ఎంత దూరమైనా నడవగలిగానని ఇదంతా యోగా ద్వారా తనకు ప్రయోజనం చేకూరిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమాలు విజయవంతం చేయుటలో ఏపీ యోగాసభ మచిలీపట్నం విభాగానికి ఒక ప్రత్యేక స్థానం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో యోగా గురువులు మద్దాల చింతయ్య, శీలం రమేష్, వడ్డీ శ్రీనివాసు, యోగ సభ్యులు తేజస్వి కుమార్, సమాచార పౌర సంబంధాల శాఖ ఉపసంచాలకులు వెంకటేశ్వర ప్రసాద్, పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు చిన్న నరసింహులు,జిల్లా పరిషత్ ఏ ఓ మానేపల్లి శ్రీనివాస్, విశ్రాంత అగ్నిమాపక అధికారి, జగన్మోహన్రావు, ఆర్.డి. ప్రసాద్, అశోక్ మాస్టారు, రేఖ రంజిత, రాజకుమారి, మాటూరు విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన డిఎస్పి కే. ధర్మేంద్ర



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా మహిళా పోలీస్ స్టేషన్ నూతన డిఎస్పీగా గురు వారం బాధ్యతలు స్వీకరించిన కే.ధర్మేంద్ర బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావుని జిల్లా పోలీస్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆయనకు ఎస్పీ ఆర్ గంగాధరరావు శుభాకాంక్షలు తెలిపి మహిళల, చిన్నారుల, విద్యార్థినుల భద్రతకు అధిక ప్రాధాన్యతనివ్వాలని, చట్ట పరిధిలో వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత మహిళల భద్రత. కనుక మహిళలకు రక్షణ కల్పించడంలో వెనకడుగు వేయొద్దని, మహిళల భద్రత కోసం నూతనంగా ఏర్పాటు చేయబడిన శక్తి టీమ్స్ యొక్క పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, మహిళలపై జరిగే లైంగిక దాడుల నుండి వారికి రక్షణ కల్పించాలని తెలిపారు.విద్యాలయాలు, జనసమూహం ఉన్న ప్రదేశాలలో, గ్రామ, పట్టణ పరిధిలో అవగాహన కార్యక్రమాలను ముమ్మరం చేసి ప్రతి ఒక్కరికి మహిళా రక్షణ చట్టాలు గురించి అవగాహన కలిగేలా వారిలో చైతన్యం తీసుకురావాలని ఎస్పీ ఆర్ గంగాధరరావు డిఎస్పీకి తెలిపారు.

## గుడిమెట్లని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయండి



**నందిగామ, ఆగస్టు 21, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో, ప్రభుత్వ విప్,నియోజకవర్గ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ని కలిసి ప్రత్యేక అభ్యర్థన చేశారు. చందర్లపాడు మండలంలోని గుడిమెట్ల గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు నిధులు కేటాయించాలని కోరుతూ, సచివాలయం 2వ బ్లాక్‌లో జరిగిన ఈ సమావేశంలో తన సిఫార్సు లేఖను మంత్రి కి అందజేశారు. గుడిమెట్ల గ్రామం చారిత్రాత్మకంగా ఎంతో విశేషతలు కలిగిన ప్రాంతమని ఎమ్మెల్యే సౌమ్య వివరించారు. ముఖ్యంగా, ద్వారక వెంకటేశ్వర స్వామి దేవాలయం నది పరివాహక ప్రాంతంలో కొండపై ఉండటం వల్ల ఇది ప్రకృతి సౌందర్యంతోపాటు ఆధ్యాత్మిక ప్రాధాన్యతను కలిగి ఉందని తెలిపారు. గతంలో ఈ గ్రామంలో కృష్ణ పుష్కరాలు దిగ్విజయవంతంగా నిర్వహించబడ్డాయని, మంగళ హారతి కార్యక్రమం చక్కగా జరిగిందని గుర్తు చేశారు. అంతేకాకుండా, గ్రామంలో ఇతర చారిత్రక దేవాలయాలు కూడా ఉండటం వల్ల ఇది పర్యాటకులను ఆకర్షించే సామర్థ్యం కలిగి ఉందని పేర్కొన్నారు. "గుడిమెట్ల గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. అలాగే, రాష్ట్ర పర్యాటక రంగానికి కొత్త ఊపిరి లభిస్తుంది" అని ఎమ్మెల్యే సౌమ్య అభిప్రాయపడ్డారు. మంత్రి దుర్గేష్ ఈ అభ్యర్థనపై సానుకూలంగా స్పందిస్తూ, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సమావేశం రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధిని ప్రోత్సహించే దిశగా మరో అడుగుగా చూడవచ్చు. ప్రభుత్వం ఇప్పటికే పలు చారిత్రక స్థలాలను పర్యాటక కేంద్రాలుగా మార్చేందుకు కృషి చేస్తోంది. గుడిమెట్ల గ్రామ అభివృద్ధి ప్రాజెక్టు కూడా ఇందులో భాగమవుతుందని ఆశించవచ్చు అన్నారు.

## పట్టణంలో పర్యటించిన మున్సిపల్ చైర్మన్



**నందిగామ, ఆగస్టు 21, మేజర్ న్యూస్:** పట్టణంలో ప్రభుత్వ విప్, తంగిరాల సౌమ్య ఆదేశానుసారం పట్టణ పరిధిలోని 12 వ వార్డులో నూతనంగా నిర్మించవలసిన డ్రైనేజ్ వ్యవస్థను పరిశీలించారు. అనంతరం పల్లగిరి వద్ద డంపింగ్ యార్డును, నూతనంగా ఏర్పాటు చేయవలసిన చెత్త రీసైక్లింగ్ యూనిట్ కు కావలసిన స్థలాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఫణి శ్రీనివాస్, సతీష్ ఇంజనీరింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో న్యూట్రిషన్ డే విత్ గ్రాండ్ పేరెంట్స్





**కృష్ణలంక మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీచైతన్య కృష్ణలంక శాఖలో "న్యూట్రిషన్ డే విత్ గ్రాండ్ పేరెంట్స్" అనే కార్యక్రమం ఘనంగా నిర్వహించి, న్యూట్రిషన్ ఫుడ్ గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మహాలక్ష్మి మాట్లాడుతూ సరైన ఆహారమే ఆరోగ్యం, ఆరోగ్యకరమైన జీవితం సుసంపన్నమైన జీవితం" అని పెద్దలు చెప్పేమాట, పిల్లల పోషక ఆహారం శారీరక, మానసిక అభివృద్ధికి వారి ముఖ్యం అన్నారు. పిల్లలకు సరైన పోషకాహారం అందించడం ద్వారా వారి భవిష్యత్తుకు పునాది వేసి ఆరోగ్యకరమైన భావిభారతపౌరులుగా తీర్చిదిద్దవచ్చు అన్నారు. పోషక ఆహారం వలన శారీరక పెరుగుదల, మెదడు అభివృద్ధి, రోగనిరోధక శక్తి, చురుకుదనం, దీర్ఘకాలిక ఆరోగ్యం కలుగుతాయని ఉద్ఘాటించారు. గ్రాండ్ పేరెంట్స్ కాలంలో తీసుకునే ఆహారంలో కార్బోహైడేట్లు, ప్రోటీన్లు, కొవ్వులు, విటమిన్లు, ఖనిజాలు, నీరు మొదలైన సమతుల్యమైన ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యవంతమైన జీవనాన్ని కొనసాగిస్తున్నారు. సహజమైనవి కాలనుగుణమైనవి ఆహారంగా స్వీకరించేవారు కాని నేడు ప్రాసెస్ చేసేవి, పోషకాల లోపం, వేగవంతంగా సులభంగా లభించే ఆహర పదార్థాలు స్వీకరించడం వలన అనారోగ్యానికి గురవుతున్నారు అని ఆహారపు అలల్లలు మార్చుకోవాలని, జంక్ ఫుడ్ జోలికి పోకూడదని తల్లిదండ్రులకు, పిల్లలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ జి.యం యం.మురళి కృష్ణ, ఆర్.ఐ. జె రాజేష్ బాబు, అకడమిక్ జోనల్ వి.లక్ష్మి, ఇన్చార్జులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులకు న్యూట్రిషన్ ఫుడ్ ప్రాధాన్యాన్ని తెలియజేశారు.

## తెలుగువారు మరువలేని ఆశా కిరణం మండలి వెంకట కృష్ణారావు

**నాగాయలంక ఆగస్టు 21 మేజర్ న్యూస్ :** గ్రామంలోని షిరిడి సాయిబాబా దేవాలయ సమీపంలోని మండలి వెంకట కృష్ణారావు 18వ రోజు శత జయంతి వేడుకల సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన మత్తి రామచంద్ర రావు, క్రిష్ణా రావు విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. రామచంద్ర రావు మాట్లాడుతూ తెలుగు భాష పట్ల, దివిసీమ, ప్రాంత ప్రజల పట్ల ఎనలేని అభిమానం చూపే వారని వారికి ఏ బాధ వచ్చినా, తక్షణమే స్పందించి, ఉన్న వెంటనే వచ్చి వారి యొక్క బాధల గురించి సంబంధిత పెద్దలతోనూ, అధి కారులతోనూ, ఆ రోజులలో తరచూ సంప్ర దింపులు జరిపే వారని, వారి బాధలు తీర్చుటకు శతవిధాల ప్రయత్నాలు చేసేవారని వివరించి నారు.మా స్వగ్రామం బావ దేవరపల్లి గ్రామంలో అనునిత్యం దివి సీమ ప్రాంత ప్రజలకు,త్రాగునీరు,పంట నీరు,కోసం ప్రజలు పడుతున్న బాధలను చూసి రాజకీయాల లోనికి, వచ్చి ఉమ్మడి రాష్ట్ర మంత్రిగా అనేక సేవా కార్య క్రమాలు చేసి సఫలీ కృతమై నారు.శత జయంతి వేడుకల కమిటీ జరిపిన, ఈ కార్యక్ర మములో,భావదేవరపల్లి సర్పంచ్ మండలి ఉదయ్ భాస్కర్, జన సేన సెంట్రల్ ఆంధ్రా జోన్ సభ్యులు, బండ్రెడ్డి మల్లికార్జున్, నాగాయలంక సర్పంచ్ కైతెపల్లి.అంకాలు, నాగాయలంక పి ఎసిఎస్ సభ్యులు తాడేపల్లి పాపారావు మాది వాడ అర్జున్ రావు,తలశిల. స్వర్ణలత, రేమాల బాబురావు,గుడివాడ శివాజీ,షేక్.జానీ బండ్రెడ్డి శీను తలశిల శివరామకృష్ణ బండ్రెడ్డి.బోసు, తలశిల వెంకటేశ్వరరావు, తలశిల.శివశంకర్, భాషాభిమానులు, పెద్దలు,కూటమి నాయకులు పాల్గొన్నారు.



# క్రీడాకారుల సమగ్ర ఆరోగ్యానికి దంత సంరక్షణ కీలకం




**విజయవాడ, ఆగస్టు 21 మేజర్ న్యూస్ :** క్రీడాకారులకు ప్రభుత్వ పరంగా క్రీడా సౌకర్యాలతో పాటు ఆరోగ్య సంరక్షణపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. గురువారం ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం శాప్ కార్యాలయం ఇండియన్ అకాడమీ ఆఫ్ స్పోర్ట్స్ డెంటిస్ట్రీ ఆధ్వర్యంలో క్రీడా దంత సురక్ష - ఛాంపియన్స్ విన్నింగ్ స్మైల్స్ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ దంత సంరక్షణను కాపాడుకోవల్సిన ఆవశ్యకత ముఖ్యంగా క్రీడాకారులపై ఉందని, అందుకే ప్రభుత్వ పరంగా ఇలాంటి కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. క్రీడాకారుల సమగ్ర ఆరోగ్యానికి దంత సంరక్షణ కూడా కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ముఖ్యంగా క్రీడాకారులకు దంత సంరక్షణ లో మెలుకువలు పాటించాల్సి ఉందన్నారు. రెగ్యులర్ గా డెంటల్ చెకప్‌లు చేయించుకుంటే డెంటల్ సమస్యలను నివారించవచ్చన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా యువ క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో మరింత మెరుగైన ప్రతిభను కనబరచే వీలుందని మంత్రి తెలిపారు. డా. శ్రీవల్లి రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక వర్క్‌షాప్‌లో క్రీడాకారులకు క్రీడల్లో నోటి ఆరోగ్య ప్రాముఖ్యత, విరిగిన పళ్ల అత్యవసర నిర్వహణ, క్రీడలకు ప్రత్యేకంగా ఉండే మౌత్‌గార్డ్స్ వినియోగంపై అవగాహన కల్పించారు. అదనంగా, క్రీడాకారులకు ఓరల్ హెల్త్ స్క్రీనింగ్ నిర్వహించగా, రాబోయే నెలల్లో బేసిక్ లైఫ్ సపోర్ట్ సర్టిఫికేషన్ శిక్షణ కూడా ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో శాప్ చైర్మన్ రవి నాయుడు, శాప్ వీసీ, ఎండీ గిరీషా, ఇండియన్ డెంటల్ అసోషియేషన్ కోస్టల్ ఆంధ్రా బ్రాంచ్ అధ్యక్షులు డాక్టర్ శిల్పారావు, సెక్రటరీ డాక్టర్ అజయ్ బెనర్జీ, డాక్టర్ అతుల్ సుర్వే, క్రీడాకారులు, కోచ్ లు తదితరలు పాల్గొన్నారు.










## నిరసన బాట పట్టబోతున్న పాత ఎడ్లంక గ్రామస్తులు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** కృష్ణానది గర్భంలో ఉంటూ వరదలు వచ్చిన ప్రతిసారి నివాసాలు కొట్టుకుపోతూ సర్వస్వం కోల్పోయిన బాధితులు, ప్రమాదపు అంచున ఉన్న నివాసాల బాధితులు ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా నిరసన చేపట్టేందుకు సిద్ధమవుతున్నారని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోవా గోవర్ధన్ తెలిపారు. వరదలు వచ్చిన ప్రతి సందర్భంలో అధికారులు తమ విధుల్లో భాగంగా పరిశీలనకు వచ్చి హామీలు ఇవ్వడం తప్ప ఏ ఒక్క సమస్య పరిష్కారం చేయలేదని అంటున్నారు. 7 సంవత్సరాలనుండి ఎదురుచూసి విసిగిపోయామని తమ పరిస్థితి మరింత దయనీయంగా తయారయిందని ఆందోళన వ్యక్తం చేశారు. నదిలో కలిసిపోయిన నివాసాల వారికి కనీసం ఇంటి స్థలం కూడా కేటాయించకపోవడం ఇప్పుడు మరిన్ని నివాసాలు నది అంచున కూలిపోవడానికి సిద్ధంగా ఉండడంతో గ్రామస్తులందరిలో తీవ్ర భయాందోళనలు రేకెత్తుతున్నాయి.ఈ దుర్భర పరిస్థితుల్లో గ్రామస్తులు అంతా కలసి తమ సమస్యల పరిష్కారం కోసం నిరసన చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకోగా గ్రామస్తులకు అండగా దోవా గోవర్ధన్ సంఘీభావం తెలిపారు.

## శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి వారి అన్నదానానికి విరాళం



**జగ్గయ్యపేట, ఆగస్టు 21, మేజర్ న్యూస్ :** పావన కృష్ణానది తీరమున ప్రసిద్ధి చెందిన పుణ్య క్షేత్రమైన స్వయంభూ శ్రీ పంచనారసింహ క్షేత్రమై నెలకొనియున్న వేదాద్రి గ్రామం, శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో ప్రతిరోజు జరుగు అన్నదానమునకు ఎన్.టి.ఆర్.జిల్లా, కొండపల్లి వాస్తవ్యులు, గిరిజన సంక్షేమ శాఖ, సీనియర్ అసిస్టెంట్ చతుర్వేదుల ఆది నారాయణ శాస్త్రి-రాజ్యలక్ష్మీ అనువారు రూ. 10,000లు (అక్షరాల పది వేల రూపాయిలు మాత్రమే) నగదు ద్వారా గురువారం,విరాళము సమర్పించారు. వారికి కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు శ్రీ స్వామి వారి శేష వస్త్రం, లడ్డు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమములో దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వియల్. ఇందిరా దత్తు వారి తరుపున పి. రామ్ ప్రసాద్, ఆలయ ఈవో కానూరు సురేష్ పాల్గొన్నారు.

## సిసి రవికుమార్‌కు అవార్డు ప్రశంసా పత్రం



**ఎ.కొండూరు, మేజర్ న్యూస్ :** స్థానిక వెలుగు కార్యాలయంలో రేపూడి క్లస్టర్ సిసిగా విధులు నిర్వహిస్తున్న బి.రవి కుమార్ ఉత్తమ సేవలు అందించినందుకు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా జిల్లా కలెక్టర్ లక్ష్మిశ, పిడి నాంచారరావు ప్రశంసా పత్రంతో పాటు అవార్డు అందించారు. సీసీ రవి కుమార్ కు వెలుగు కార్యాలయ సిబ్బంది పలువురు అభినందించారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్య నందు
చందర్లపాడు, ఇబ్రహీంపట్నం, మైలవరం,
గంపలగూడెం మండలాల్లో
పని చేయుటకు విలేకరులు కావలెను.
ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999